విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 14, ఆగస్టు 2024

కెమెరామెన్ రాజు మృతి దిగ్భ్రాంతికరం

సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ సంతాపం..

విశాలాంధ్ర అనంతపురం : టీవీ5 కెమెరామెన్‌గా పనిచేస్తున్న శేఖర్ మృతి దిగ్భ్రాంతికరం అని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత కొన్నేళ్లుగా మీడియా రంగంలో పనిచేస్తున్న శేఖర్ గుండెపోటుతో మరణించారు. మంచి వ్యక్తి మృదుస్వభావి మితభాషిగా అందరితో సరదాగా ఉంటూ ఇవాళ సాయంత్రం వరకు అందరితోనూ సరదాగా ఉంటూ ఆనందంగా గడిపిన శేఖర్ మృతి చెందడం అందరినీ విస్మయానికి గురిచేసింది అన్నారు. ఆయనకు వారి కుటుంబానికి సాను భూతిని వ్యక్తం చేస్తున్నానన్నారు.

మంచి జర్నలిస్టు మృతి చెందడం బాధాకరం

విశాలాంధ్ర, రాప్తాడు : అనంతపురం టీవీ5 కెమెరామెన్ శేఖర్ మంచి జర్నలిస్టుగా గుర్తింపు పొందారని, గుండెపోటుతో మరణించడం బాధాకరమని ఎమ్మెల్యే పరిటాల సునీత ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం రాత్రి అకాలమరణం చెందగా మంగళవారం అనంతపురంలోని శేఖర్ నివాసానికి వెళ్లి ఆయన భౌతికకాయాన్ని సందర్శించి, పూలమాలతో నివాళులు అర్పించారు. అనంతరం శేఖర్ కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

ఏపీఎండీపీ పైపులైన్ ఏర్పాటు చేయాలి

ఎమ్మెల్యే దగ్గుపాటికి సీపీఐ నగర్ సమితి వినతి

విశాలాంధ్ర, అనంతపురం : ఏ.పి.యం.డీ.పీ. పైపులైను ఏర్పాటు చేసి ప్రతిరోజు నీరు అందించాలని అనంత అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటప్రసాద్‌కు మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీపీఐ నగర్ సమితి కార్యదర్శి ఎన్ శ్రీరాములు, సహాయ కార్యదర్శులు రమణయ్య, అలిపిరా వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనంతపురము నగరపాలక సంస్థ పరిధిలోని గత ప్రభుత్వ హయాంలో మంచినీటి సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే రూ.140 కోట్లు వెచ్చించి ఏ.పి.యం.డీ.పీ. పైపులైన్ ద్వారా 50 డివిజన్లకు ట్యాంకులు నిర్మించి నూతన పైపులైన్ ద్వారా నీటిని అందించాలని వర్క్ చేయడం జరిగిందన్నారు. వాటిలో దాదాపు పాతవూరుకు సంబంధించి 18 డివిజన్లకు పైపులైన్ వర్క్ పెండింగ్లో ఉందన్నారు. న్యూటౌన్ ప్రజలకు ప్రతిరోజు మంచినీటి సరఫరా చేస్తున్నారు. పాతూరు ప్రజలకు మాత్రం 2 రోజులకు ఒకసారి నీరు అందిస్తున్నారన్నారు. నగరంలో చిన్నపాటి వర్షాలకు రాజురోడ్డు, సుభాషేరోడ్డు, గుల్జార్పేట, కమలానగర్ కాలువలు నిండి మురికినీరు రోడ్లపైకి పారుతూ నగరవాసులకు ఇబ్బందికమైన పరిస్థితి ఏర్పడుతుంది అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజి ఏర్పాటు చేయాలని కోరారు.

అనంతపురం మార్కెట్ యార్డు వద్ద గల చెత్తకు నిప్పు పెట్టడం వల్ల ప్రతిరోజు పొగ, దుమ్మధూళితో అక్కడ ప్రజలు శ్వాసకోస వ్యాధులతో ఇబ్బంది పడుతున్నారన్నారు. ఆ పొగ వలన గతంలో రోడ్డు కనిపించక ఆర్టీసి బస్సు ట్రాక్టర్ యాక్సిడెంట్ అయ్యి ఆరుగురు చనిపోయారన్నారు. గత వై.సి.పి. ప్రభుత్వం అక్కడి చెత్తను రూ.27 కోట్లు వెచ్చించి సైక్లింగ్ చేసి అలాగే డంపింగ్ యార్డును తరలిస్తున్నామని చెప్పి, పెద్దఎత్తున అవినీతికి పాల్పడ్డారు అన్నారు. అవినీతికి పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలన్నారు.

అనంతపురం కార్పొరేషన్‌లో మూడేళ్లలో రోడ్లు, కాలువలు, మొక్కలు, కుక్కల పేరిట వందల కోట్ల అవినీతి జరిగిం దని కార్పొరేషన్లో వున్న వై.సి.పి కార్పొరేటర్లు, వై.సి.పి. పార్టీ డిప్యూటీ మేయర్ పెద్దఎత్తున అవినీతి జరిగిందన్నారు. వై.సి.పి. ఎమ్మెల్యే, ఎం.పి సమక్షంలో వాదులాడుకున్నారని, వాటిపైన సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపి అవినీతికి పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని మరొకసారి కోరామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు సంతోష్, శ్రీన, లాయర్ శ్రీనివాసులు, పి.మున్నాఫ్, ఆర్ సుందర రాజు, సి నాగప్ప, ఈ ప్రసాద్, ఎన్.జిలాన్ భాష, సి.కాజా మొయిద్దీన్, ఎస్.పి ఖాజా హుస్సేన్, చాంద్ భాష, ఈ.నారాయణ స్వామి, ఎస్.జమీర్ భాష, సి. రమణ పాల్గొన్నారు.

ఇంటి పట్టాలు అందజేయండి

అనంత నగర పాలక సంస్థ పరిధిలోని 2వ డివిజన్ కల్పనజోష్ కాలనీ, 24వ డివిజన్ చంద్ర రాజేశ్వరరావు కాలనీ మరియు 40 డివిజన్ పార్వతమ్మ కాలనీలలో ప్రజలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని సిపిఐ నగర్ సమితి నగర కార్యదర్శి శ్రీరాములు, సహాయ కార్యదర్శులు రమణయ్య, ఆలిపిరాలు మంగళవారం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. 20 సంవత్సరాలుగా ఇండ్లు నిర్మించుకొని పేదలు నివాసం ఉన్నారని పేర్కొన్నారు. అక్కడి ప్రజలకు రోడ్లు, కాలువలు కార్పొరేషన్ ద్వారా ఏర్పాటు చేసిందని, ప్రతి ఇంటికీ ఆధార్‌కార్డు, రేషన్‌కార్డులు ఉన్నాయని, ప్రభుత్వం నుండి అన్ని పథకాలు అందుతున్నాయి అన్నారు. మూడు డివిజన్లలో పేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని కోరారు.

కార్పొరేట్ స్థలాలకు కంచె వేయండి

కార్పొరేట్ స్థలాలకు కంచె ఏర్పాటు చేసి ప్రభుత్వ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్‌కు సిపిఐ నగర్ సమితి నగర కార్యదర్శి ఎన్. శ్రీరాముల, నగర సహాయ కార్యదర్శులు బి.రమణయ్య, అల్లిపీరా వినతి పత్రాన్ని అందజేశారు.

అనంతపురం ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు జిల్లా వ్యాప్తంగా ప్రతిరోజు ఓ.పిలో చూపించుకోవడానికి 2000 నుండి 2500 మంది వరకు ప్రజలు వస్తుంటారు. ప్రస్తుతం వున్న 750 పడకలకు గాను 500 పడకలు మాత్రమే నిధులు కేటాయిస్తున్నారు. మందుల కొరత, డాక్టర్ల కొరత, పారామెడికల్ సిబ్బంది కొరత, ప్రసూతి వార్డులో పడకల కొరత ఇటువంటి అనేక ప్రధానమైన సమస్యలతో ప్రభుత్వ వైద్యశాల కొట్టుమిట్టాడుతోంది అని పేర్కొన్నారు. 1000 పడక ఆసుపత్రిగా ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని కోరారు.

గత టిడిపి ప్రభుత్వంలో కేంద్ర ప్రభుత్వం 120 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం 30 కోట్లు కేటాయించి 150 కోట్లు వెచ్చింది సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేసిందని, అందులో 36 మంది డాక్టర్లకు గాను, 15 మంది మాత్రమే వున్నారు. వారితోనే జిల్లా నలుమూలల నుండి వచ్చే పేద వారికి సరైన వైద్యం అందడం లేదని, ప్రత్యేకంగా నిధులు కేటాయించి డాక్టర్ పోస్టులను, పారా మెడికల్ పోస్టులు భర్తీ చేసి పేద వారికి వైద్యం అందించాలన్నారు.

అనంతపురం ఆర్టీసి బస్టాండ్ వద్ద సెంట్రల్ పార్కు స్థలం 1/2 ఎకరా స్థలం కబ్జాకు గురైనది. దాదాపు 100 కోట్ల నుండి 150 కోట్ల విలువైనవి గతంలో సిపిఐ పార్టీ వల్లన పూర్వపు కమీషనర్ పి.వి.ఎస్.ఎస్.మూర్తి ప్రత్యేకమైన సర్వే టీమ్ ఏర్పాటు చేసి, సర్వే చేయడంజరిగిందన్నారు. ఆ ఆస్తిని కాపాడాలన్నారు.

పాడిపశువులకు గొర్రెలకు, మేకలకు విరివిగా రుణాలివ్వాలి

ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్నప్ప యాదవ్



విశాలాంధ్ర , శింగనమల : ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో కల్లూరు స్టేట్ బ్యాంక్ మేనేజర్ రామాంజనేయులుకి పేద లబ్ధిదారులకు విరివిగా రుణాలు ఇవ్వాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్నప్ప యాదవ్ మాట్లాడుతూ,స్టేట్ బ్యాంక్ పరిదిలోని కల్లు మడి, గుమ్మేపల్లి, ఏ కులనాగేపల్లి తదితర గ్రామాల్లో చాలామంది పేదలబ్దిదారులు ఉన్నారని,గత 5,6 సంవత్సరాలుగా వర్షాలు లేక రైతులు పంటలు సాగు చేసి నష్టపోవడం జరుగుతున్నదని, పేద రైతులు చేతివృత్తుల వారు ఉన్నారని, బ్యాంకునుండి పాడి పశువులు, గొర్రెలకు, మేకలకు, రుణాలు విరివిగా ఇవ్వాలని ఇంటిమేట్ చేశారు పెట్టిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక పంటలు సరిగా పడక తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున కనీసం బ్యాంకుల ద్వారానైనా అర్హులందరికీ రుణాలు మంజూరు చేయాలని,పాడి పశువులు అంతరించిపోయి గ్రామాలలో పాలు దొరకక కల్తీ పాలు త్రాగే పరిస్థితి వచ్చిందని, యూరియా ద్వారా కెమికల్స్ తో పాలని తయారు చేస్తున్నారని, వాటికి ఫుల్ స్టాప్ పెట్టాలంటే బ్యాంకులు ముందు కు వచ్చి ఎనుములకు, ఆవులకు, గొర్రెలకు, మేకలకు కోళ్లకు రుణాలు ఇచ్చి ఆదుకో ని వారి జీవన పరిస్థితులు మెరుగుపడే విధంగా చూడాలని, ప్రయివేట్ ఫైనాన్స్ వడ్డీవ్యాపారుల దగ్గర కంతులుకట్టలేక వారివేదింపులువల్ల జీవితాలు బుగ్గిపాలయ్యాయని వీటిని దృష్టిలో పెట్టుకొనిపాడిపశువులకు చేతివృత్తుల వారికి అన్నివర్గాల వారికి విరివిగా రుణాలు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో శింగనమల నియోజకవర్గ రైతుసంఘం అధ్యక్షులు మధు యాదవ్, రైతు సంఘం నాయకులు రామ సుబ్బారెడ్డి, సుంకన్న,నాగరాజు, సురేష్ ఆదినారాయణ, నల్లప్ప, ఆచారి పాల్గొన్నారు,

కేరళ వరద బాధితులకు విరాళాల సేకరణ

విశాలాంధ్ర,అనంతపురం : కేరళ వరద వాయినాడు జిల్లా బాధితుల సహాయార్థం మంగళవారం ఏ.ఐ.వై.ఎఫ్ ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. ఏ.ఐ.వై.ఎఫ్ జిల్లా కార్యదర్శి సంతోష్ కుమార్ మాట్లాడుతూ, కేరళలో కొండ చరియలు విరగటం, విపరీతమైన వరద రావడం వల్ల వందలాది మంది ప్రాణాలు కోల్పోవడంతో పాటు, వేలాదిమంది గల్లంతయ్యారని, అనేక కుటుంబాలు నిరాశ్రయులయ్యారని అన్నారు. అందరూ కూడా తమ తమ తమస్థాయిలో మానవతా దృక్పథంతో సహాయం అందించి ఏదైనా ప్రకృతి విలయానికి నష్టపోయిన వారికి చేయూతనివ్వడానికి మేమున్నామంటూ వారి సహాయ గుణాన్ని చాటుకున్నారని అన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం దాన్ని జాతీయ విపత్తుగా భావించి పూర్తిస్థాయిగా సహకరించాల్సిన బాధ్యతను విస్మరించి ప్రాణాపాయంలో కొట్టుమిట్టాడుతున్న వాయినాడు జిల్లా ప్రజలను కాపాడాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.వై.ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆనంద్ కుమార్ అధ్యక్షుడు శ్రీనివాస్ జిల్లా నాయకులు చాంద్బాషా, చంద్రశేఖర్, కుమార్, రాంబాబు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు..

విద్యార్థి దశ నుండే దేశభక్తి పెంపొందించుకోవాలి

జడ్పీచైర్మన్ బోయ గిరిజమ్మ ..

విశాలాంధ్ర, అనంతపురం అర్బన్: విద్యార్థి దశనుండే దేశభక్తి పెంపొందించుకోవాలని జడ్పీచైర్మన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు. ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలలో భాగంగా విద్యార్థులకు దేశభక్తి పెంపొందించడానికి వారికి వివిధ పోటీలను నిర్వహించారు. విజేత విద్యార్థులకు మంగళవారం జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ క్యాంప్ కార్యాలయంలో బోయ గిరిజమ్మ చేతుల మీదుగా విజేతలకు బహుమతులను ప్రదానం చేసారు. గిరిజమ్మ మాట్లాడుతూ విద్యార్థులలో దేశభక్తిని విద్యార్థి దశ నుండే పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. చదువుతోపాటు సాంస్కృతిక, సమాజ సేవ, క్రీడా పోటీలలో పాల్గొనాలన్నారు. భారత దేశ స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న మహనీయుల జీవిత చరిత్రను నేటి విద్యార్థులు తెలుసుకొని వారి అడుగుజాడల్లో నడవా లని గిరిజమ్మ సూచించారు. నేడు యువతి , యువ కులు స్వతంత్ర సమరయోధులను మర్చిపోతున్నారనీ కాబట్టి ప్రతిఒక్క విద్యాసంస్థలలో స్వాతంత్ర సమర యోధుల గురించి, వారు స్వాతంత్రం కోసం చేసిన పోరాటాల గురించి విద్యార్థులకు తెలియచెప్పాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి జి. నందిత, సభ్యులు ఎస్ చాందిని, ఈరమ్మ, ప్రసిల్లా, ఎస్.రాజా, ధోని, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అక్రమ సంబంధం నేపథ్యంలో హత్య...

విశాలాంధ్ర, కళ్యాణదుర్గం : కంబదూరు మండలం ఐ పార్సపల్లి గ్రామంలో అక్రమ సంబంధం నేపథ్యంలో హత్య జరిగిన ఘటన సోమవారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్సై ఆంజనేయులు, గ్రామస్తులు తెలిపిన వివరాలిలా ఐపార్సపల్లి గ్రామానికి చెందిన హరిజన తిప్పేస్వామి(40) సొంత ఇంటి కోసం కంబదూరు నుంచి సిమెంట్ ఆటోలో వేసి ద్విచక్ర వాహనంలో ఐపార్సపల్లి గ్రామానికి వెళుతుండగా చాకలిరేవు సమీపంలో ద్విచక్ర వాహనాన్ని అడ్డగించిహత్య చేశారు. సమాచారం అందడంతో ఘటన స్థలానికి కంబదూరు ఎస్ఐ చేరుకొని గంటల వ్యవధిలోనే హత్యకు గల కారణాలను ఆరాతీశారు. నిందితులు రాజు, నరేష్‌లు అతి కిరాతకంగా బండరాళ్లతో చంపారని, వారిని అదుపులోకి తీసుకొని విచారణ చేయగా మా సొంత రక్తసంబంధితులకు అక్రమ సంబంధం తిప్పేస్వామి ఉండేవాడని పలుమార్లు మందలించిన ప్రవర్తన అతను మార్చుకోపోవడంతో హత్య చేశామని వెల్లడించారన్నారు. మృతుడు తిప్పేస్వామికి భార్య సుశీలమ్మ ఇద్దరూ పిల్లలు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించమన్నారు.

పైడిమర్రి సుబ్బారావుకు ఘన నివాళి

విశాలాంధ్ర, గుత్తి : పట్టణ పెన్షనర్స్ భవనంలో మంగళవారం పెన్షనర్స్ నాయకులు పెన్షనర్స్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ స్వర్ణాంబ, అదనపు కార్యదర్శి జేన్నే కుల్లాయిబాబు ఆధ్వర్యంలో భారత జాతీయ ప్రతిజ్ఞ రచయిత పైడిమర్రి వెంకట సుబ్బారావు వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా పైడి మర్రి వెంకట సుబ్బారావు చిత్ర పటానికి సెక్రెటరీ రామ్ మోహన్, అదనపు కార్యదర్శి జేన్నే కుల్లాయిబాబు పూల మాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం పెన్షనర్స్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ స్వర్ణాంబ, అదనపు కార్యదర్శి జేన్నే కుల్లాయిబాబు, జాయింట్ సెక్రటరీ లక్ష్మి నారాయణ రెడ్డి మాట్లాడుతూ పైడి మర్రి వెంకట సుబ్బారావు నల్గొండ జిల్లా అన్నే పర్తిలో 1916 జూన్ 10 న జన్మించారని,ఈయన 1962 ఇండో-చైనా వార్ జరిగే టైమ్ లో మన దేశ పౌరులను ఉత్తేజ పరచడానికి ఒక ప్రతిజ్ఞ రాశారు. రచయిత పైడి మర్రి సుబ్బారావు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దీనిని ఆమోదించి మొదట 1963 వైజాగ్ లోని ఒక స్కూల్లో ఈ ప్రతిజ్ఞ చేసారు.1964 లో అప్పటికే కేంద్ర విద్యా శాఖ మంత్రి కరీం చాంగలా దీన్ని ఆమోదించి 18 భాషల్లోకి అనువాద ము చేయించారు. 1965 జనవరి 26 న దీనిని జాతీయ ప్రతిజ్ఞ గా పాఠ్యపుస్తకము మీద ఉండేలా, పాఠశాలలో ప్రతిజ్ఞ చేసేలా ఆమోదించారు. ఆయన ప్రతిజ్ఞ దేశం మొత్తం చెప్తుంది అని ఆయన 1987 చనిపోయే ముందు వరకు ఆయనకు తెలియదు. ఆరోజు ఆయన జయంతి అని అదనపు కార్యదర్శి జేన్నే కుల్లాయి బాబు తెలిపారు. కార్యక్రమంలో పెన్షనర్స్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ స్వర్ణాంబ, సెక్రెటరీ రామ్మోహన్, అదనపు కార్యదర్శి జేన్నే కుల్లాయిబాబు, జాయింట్ సెక్రటరీ లక్ష్మి నారాయణ రెడ్డి, వెంకటేష్, నారాయణ రెడ్డి, పైక్షావలి,చెన్నారెడ్డి, నారాయణ శెట్టి,సంపత్ కుమార్ పాల్గొన్నారు.

సెంట్రల్ యూనివర్సిటీలో ర్యాగింగ్ వ్యతిరేక ర్యాలీ

విశాలాంధ్ర, అనంతపురం : యాంటీ ర్యాగింగ్ సెల్, ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో మంగళవారం జంతలూరు, బుక్కరాయసముద్రం క్యాంపస్‌లో ర్యాగింగ్ వ్యతిరేక ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు మరియు అధ్యాపకులు అంతా కలిసి అకడమిక్ బ్లాక్ నుండి ర్యాలీని ప్రారంభించారు. విద్యార్థులు ర్యాగింగ్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ బ్యానర్లు, ప్లకార్డులు ప్రదర్శించారు. డీన్, ప్రొఫెసర్ సి.శీలారెడ్డి ర్యాలీలో ర్యాగింగ్ యొక్క నైతిక మరియు చట్టపరమైన కోణాలను పేర్కొంటూ ప్రసంగించారు. ఆంధ్ర ప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయాన్ని ర్యాగింగ్ రహిత ప్రాంగణంగా మార్చేందుకు సమష్టి కృషికి విద్యార్థులు సంఘీభావం తెలిపినందుకు ఉపకులపతి ఆచార్య ఎస్.ఎ.కోరి అభినందించారు. యాంటీ ర్యాగింగ్ సెల్ చైర్మన్ డాక్టర్ వై కేశవ రెడ్డి, కన్వీనర్ డాక్టర్ ఎంఎస్ ఆర్ ఆంజనేయులు, ర్యాలీ కో-ఆర్డినేటర్ డాక్టర్ సందీప్ ఇ, యాంటీ ర్యాగింగ్ సెల్ మెంబర్ డాక్టర్ చెల్లి కావ్య ఈ కార్యక్రమానికి కో-ఆర్డినేట్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జి.రామ్ రెడ్డి, డాక్టర్ బాబు. జి.డాక్టర్ రాజేష్ కోట పాల్గొన్నారు.

'మాతృ మరియు శిశు మరణాలు అరికట్టాలి..

డీఎంహెచ్ ఓ డా.ఈ బి .దేవి

విశాలాంధ్ర, అనంతపురం : 'మాతృ మరియు శిశు మరణాలు అరికట్టాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ.బి దేవి అన్నారు. మంగళవారం ఆమె అధ్యక్షతన గత మాసంలో జిల్లాలో జరిగిన 2 మాతృమరణాలు, 19 శిశు మరణాలుకు గాను. 2 మాతృమరణాలు. 6 శిశు మరణాలు ర్యాండమ్‌గా మరణాలు జరగడానికి గల కారణాలను ఆ ప్రాంత డాక్టర్లు మరియు సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ.. మాతృమరణాలు శిశు మరణాలు నివారించాలని , ముఖ్యంగ శిశు మరణం కానీ మాతృ మరణం కానీ జరిగినప్పుడు మరణానికి ముందు ఏ రకమైన ఇబ్బందులు ఎదురైనాయి మరణానికి గల కారణాలు తెలుసుకొని. మరోసారి అలాంటికారణంతో మరణం జరగకుండా డాక్టర్స్, సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే. గర్భిణీ స్త్రీ డెలివరీ తరువాత కూడా తగిన జాగ్రతలు తీసుకోవాలని తెలిపారు.

ఐసిడిఎస్. ప్రాజెక్టు వారు. గర్భిణీ స్త్రీలకు అందించే న్యూట్రిషన్ ఫుడ్ ను వారు సంపూర్ణముగా తీసుకొనేలా చూసి. రక్త హీనతతో. బాధ పడకుండా చూడాలని ఆదేసించారు. అలాగే మాతృ మరణం జరిగి నపుడు. జిల్లా నోడల్ టీం కూడా క్షేత్రస్థాయికి వెళ్లి విచారించాలన్నారు. ప్రతి గర్భిణీ స్త్రీని 12 వారలు లోపు రిజిస్ట్రార్ చేసుకొని. ఆమెకు అన్నిరకాల వైద్య పరీక్షలు. వైద్యసేవలు అందించాలని కోరారు. ఏ తల్లి ప్రసవ అనంతరం అధిక రక్తస్రావంతో మరణించ కూడదని , ప్రతి గర్భిణీ స్త్రీని పరీక్షించాలని. ప్రమాదకర లక్షణాలు వున్న గర్భిణీ స్త్రీల పట్ల తగిన జాగ్రతలు తీసుకొంటూ సుఖప్రసవం జరిగేలా చూడాలని ఆదేశించారు.

రక్త హీనత వున్నా ,గుండె సంబంధిత సమస్యలు వున్నా ,తక్కువ ఎత్తు , తల్లి గర్భం లో ఉమ్మనీరు తక్కువ వున్నా ,బిడ్డ పెరుగుదల లేకపోయిన , హై రిస్క్ గర్భవతులను గుర్తించి వారికీ ప్రత్యేక వైద్యసేవలు అందించాలని కోరారు

ఆశాడే రోజున ప్రాథమిక ఆరోగ్య కేంద్రము డాక్టర్స్,వైద్య సిబ్బందికి. గర్భిణీ స్త్రీలకు ,, తల్లి, బిడ్డకు సంబంధించిన ఆరోగ్యం పై అవగాహన కల్పించాలని ఆదేశించారు. శిశు మరణాలవిషయంలో కూడా తగిన జాగ్రతలు తీసుకోవాలన్న ఏ శిశువు ఐన నెలలు నిండక పుట్టిన, లేదా తక్కువ బరువుతో పుట్టిన,శ్వాస తీసుకోవడం లో ఇబ్బంది పడుతున్న, యన్ ఆర్ సి లో చేర్పించి పిల్లల ఆరోగ్యం కాపాడాలన్నారు, మాల్ న్యూట్రిషన్ వల్ల ఏ శిశువు మరణించ కూడదన్నారు. పుట్టిన ప్రతి శిశువుకు గంటలోపు తల్లిపాలు తాగించాలన్నారు బుడ్డి పాలు తాగించడం మంచిది కాదన్నారు. ప్రతి తల్లి శిశువుకు పాలిచ్చు టెక్నిక్స్ తెలుసుకోవాలన్నారు. అంతిమంగా ఏ శిశువు జన్మిస్తూ మరణించకూడదన్నారు.

ఈ సమావేశంలో డిసిహెచ్ఎస్ డాపాల్ రవికుమార్. డా.యుగంధర్ డిఐఓ, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి డాక్టర్స్ నవీన్ కుమార్, డా.శంకర్ నారాయణ. ఎంపీహెచ్ఈఓ లక్ష్మన్న, ఎంపి హెచ్ యస్ హేమలత, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

చనిపోయిన వ్యక్తి అవయవాలతో పునర్జన్మ

విశాలాంధ్ర, జేఎన్టీయూఏ: చనిపోయిన వ్యక్తులు అవయవాలతో పునర్జన్మ ఇవ్వవచ్చని అసోసియేట్ ప్రొఫెసర్ శ్రీ వెంకట పద్మావతి కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ(తిరుపతి) డా.ఏం శ్వేత పేర్కొన్నారు. మంగళవారంఅంగళ్ళు లోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రపంచ అవయవదాన దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ. మృతి చెందిన వ్యక్తి నుంచి 8 మందికి అవయవాలను అమర్చవచ్చు అన్నారు. మన పురాణాల ప్రకారం, ఆత్మకు మరణం ఉండదు అని, శరీరానికి మాత్రమే ఉంటుంది అని, ఆత్మ ఉన్నంతవరకే శరీరం శరీరంలా ఉంటుంది. ఒక్కసారి మరణిస్తే, మరు క్షణం నుంచి ఆ శరీరం పాడైపోతూనే ఉంటుంది. అయితే కొంత టైమ్ లోపు కళ్లు, కిడ్నీలు, లివర్ వంటి కీలక అవయవాల్ని సేకరించి, ఇతర అవసరమైన, సత్ ప్రవర్తన కలిగిన వారికి సెట్ చెయ్యడం వల్ల వారికి పునర్జన్మ ఇచ్చినట్లు అవుతుంది అని ఆమె అన్నారు. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రతీ సంవత్సరం ఆగస్ట్ 13న అంతర్జాతీయ అవయవ దాన దినోత్సవం జరుపుతున్నారు. ఈ రోజున ప్రపంచ దేశాల ప్రభుత్వాలు, డాక్టర్లు, ఆస్పత్రుల నిర్వాహకులు.. అవయవ దానం గొప్పదనాన్ని వివరిస్తూ.. అవగాహనా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు అని అన్నారు. ప్రతి ఒక్కరు ఈ అవయవదానం లో పాత్రా వహించాలని అన్నారు. కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పీ.రామనాథన్, యెన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్ రాజేష్, సివిల్ అధ్యాపకులు, ఏఎస్‌సిఈ స్టూడెంట్ చాప్టర్ విద్యార్థులు పాల్గొన్నారు.

16నుండి రెవిన్యూ సదస్సులను విజయవంతం చేయండి

తహసీల్దార్ బ్రహ్మయ్య

విశాలాంధ్ర , శింగనమల : మండల వ్యాప్తంగా ఈనెల 16వ తేదీ నుంచి జరిగే రెవిన్యూ సదస్సులను విజయవంతం చేయాలని తహసిల్దార్ బ్రహ్మయ్య తెలిపారు మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ బ్రహ్మయ్య వీఆర్వోలు, గ్రామ సర్వేయర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి అన్ని సిద్ధం చేసుకుని సన్నద్ధంగా ఉండాలని తెలిపారు మండల వ్యాప్తంగా రెవిన్యూ సదస్సులు ఈనెల 16వ తేదీ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతాయని తాసిల్దార్ బ్రహ్మయ్య తెలిపారు, రెవెన్యూ సదస్సుల వివరాలు 16వ తేదీ లోలూరు 17 ఆకులేడు 20 చెన్నవరం 21 పడమటి నరసాపురం 22 పెద్ద జలాల్పురం 23 కర్ణాటక పల్లి, 24 కల్లుమడి 27 తరిమెల 29 నిదనవాడ 30 ఆనందరావుపేట 31 రాచేపల్లి, సెప్టెంబర్ 4వ తేదీ బుడ్డేపల్లి 6తేదీ సలకం చెరువు 10వ తేదీ చీలేపల్లి 11మట్లగుంది 12 శోధన పల్లి 13 శింగనమల 17 పెరవలి 20 జూలాకాలువ 24 కొరివిపల్లి 25 ఉల్లికల్లు లో ముగుస్తాయని ప్రతి ఒక్కరు వారి వారి పరిధిలోని అన్ని వివరాలు పూర్తిస్థాయిలో పెట్టుకొని సిద్ధంగా ఉండాలని తాసిల్దార్ బ్రహ్మయ్య తెలిపారు ఈ సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ వీఆర్వోలు, గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.

హంద్రీనీవా నీటి సరఫరాకు తూము వద్ద అడ్డు తొలగింపు...

విశాలాంధ్ర, రాప్తాడు : మండలంలోని ఎం.బండమీదపల్లి, లాలాసాహెబ్ పల్లి, కనగానపల్లి మండల చెరువుకు హంద్రీనీవా కాలువ ద్వారా నీరు రావడానికి తూము వద్ద అడ్డు తొలగించారు. తూము దగ్గర గత ప్రభుత్వ హయాంలో నీటిని తరలించడానికి పెద్ద బండరాళ్లు, మట్టితో తూముని పూడ్చి వేశారు. త్వరలో కాలువ ద్వారా నీరు రానుండడంతో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు మండల ఇంచార్జి ధర్మవరం మురళి సూచనలతో ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి శీనా ఆధ్వర్యంలో మంగళవారం గ్రామ పెద్దలు, ప్రజలు, యువతతో కలిసి తూము వద్ద ఉన్న మట్టిని, బండరాళ్లను తొలగించారు. మట్టిని తొలగించడానికి కృషిచేసిన యువకులను సన్మానం చేశారు. హంద్రీనీవా నీటితో వందల మంది రైతులు పంటలు పండించుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు.

నేడు రాప్తాడులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక..

విశాలాంధ్ర, రాప్తాడు : పరిటాల సునీత రాప్తాడు ఎమ్మెల్యేగా నాలుగోసారి గెలుపొందిన తర్వాత నేడు రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజా సమస్యలపరిష్కార వేదికను నిర్వహించనున్నట్లు మండల కన్వీనర్ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి శీనా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలలో ప్రజా సమస్యల ఏమైనా ఉంటే ఎమ్మెల్యే పరిటాల సునీత, అధికారులు అందుబాటులో ఉంటారని, ప్రజలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు హాజరై వేదికలో పాల్గొని సమస్యల పరిష్కారకార్యక్రమాన్ని వినియోగించుకోవాలని కోరారు.

గుత్తిలో 15న మెగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర, గుత్తి : పట్టణంలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా గుత్తి పోలీస్ స్టేషన్‌లో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నామని గుత్తి ఇంచార్జ్ సీఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్ఐ నబి రసూల్ పత్రిక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా గుత్తి ఇంచార్జ్ సిఐ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎస్పీ ఆదేశాల మేరకు డీఎస్పీ సూచనల మేరకు ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం రోజున మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నామని, గుత్తి పట్టణ, మండల ప్రజలు ప్రతిఒక్కరూ పాల్గొని రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని, ముఖ్యంగా యువత ముందుకు రావాలని సిఐ రాజశేఖర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐ రాజశేఖర్ రెడ్డి,ఎస్సై నబీ రసూల్ పాల్గొన్నారు.

వుడా పదవి కోసం అమరావతికి తెలుగుతమ్ముళ్లు

విశాలాంధ్ర-పుట్టపర్తి: నామినేటెడ్ పదవులు భర్తీ చేయడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తున్న నేపథ్యంలో పలువురు టీడీపీ నాయకులు అమరావతికి బయలుదేరి వెళ్లారు. పుట్టపర్తి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (పుడా) పదవి కోసం పలువురు జోరుగా ప్రయత్నాలు ముమ్మరం చేశారు. మున్సిపాలిటీ పరిధి వరకు ఉన్న పుడా సంస్థ పరిధి ఇప్పుడు నియోజకవర్గ స్థాయికి చేరింది. క్యాబినెట్ ర్యాంక్ గల ఈ పదవిని దక్కించుకోవడానికి అధిష్టానానికి మొరపెట్టుకుంటున్నారు. రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు అచ్చం నాయుడుకు పార్టీ ప్రధాన కార్యదర్శి మంత్రి లోకేష్ వరకు బయోడేటాలు సమర్పించుకుంటున్నారు. పార్టీకి కష్ట కాలంలో కూడా పార్టీకి సేవలు అందించమని అధిష్టా నం వద్ద మొరపెట్టుకుంటున్నారు. పదవి ఆశిస్తున్న వారిలో పట్టణ టిడిపి అధ్యక్షులు రామాంజనేయులు, తెలుగు యువత నాయకులు రామ్ లక్ష్మణులు, మాజీ పూడా చైర్మన్ కడియాల సుధాకర్, రాష్ట్ర టిడిపి మైనార్టీ విభాగం కార్యదర్శి మహమ్మద్ రఫీ, పార్టీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, చింతా దామోదర్ తదితరులు ఉన్నారు. పార్టీ అధికారంలోకి వస్తే మీకు సముచిత స్థానం కల్పిస్తామని నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి హామీ ఇచ్చారని గుర్తు చేస్తున్నారు. ఇప్పటికే పలువురు అమరావతికి చేరుకుని పావులు కదుపుతున్నట్లు సమాచారం. అయితే నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సిఫార్సు చేసిన వారికి నామినేటెడ్ పదవి దక్కుతుందని నాయకులు భావిస్తున్నారు. పుడా చైర్మన్ పదవి ఎవరికి వరిస్తుందో వేచి చూడాల్సిందే.

ఆర్భాటంలో ముందు.. అభివృద్ధిలో వెనుక

● ప్రభుత్వాలు మారినా గుంతల రోడ్లు మారడం లేదు సిపిఐ కార్యదర్శి ఆర్ జి పవిత్ర

విశాలాంధ్ర-మడకశిర: ప్రస్తుత కూటమి ప్రభుత్వం పనితీరు చూస్తుంటే రామేశ్వరం పోయిన శనేశ్వరం వదలనట్లు ఉంది అనే సామెత గుర్తొస్తోందని, ఎన్ని ప్రభుత్వాలు మారిన గుంతల రోడ్లను పూడ్చడంలో మాత్రం దొందూ దొందే అన్న విధంగా ప్రభుత్వాల పనితీరు కనిపిస్తోందని సిపిఐ తాలూకా కార్యదర్శి ఆర్‌జీ. పవిత్ర మండిపడ్డారు. మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో ఉన్న గుంతల రోడ్లను పూడ్చాలంటూ సిపిఐ, సిపిఎం నాయకుల ఆధ్వర్యంలో రోడ్లను నిర్బంధం చేసి నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా ఆర్జీ. పవిత్ర మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు దళిత వాడలను సందర్శించడం హర్షించదగ్గ విషయమని, అయితే దళితవాడలలో ఉన్నటువంటి సమస్యలను మాత్రం గాలికి వదిలేశారని, కేవలం ఫోటోలకు ఫోజులిచ్చి వెళ్తున్నారే తప్ప సమస్యల పరిష్కారం మాత్రం శూన్యమని ప్రభుత్వ తీరుపై ధ్వజమెత్తారు. ఈ గుంతల వల్ల ప్రమాదాలు జరిగి వికలాంగులు అయ్యారని, ఎన్నో ప్రాణాలు గాల్లో కలిసిపోయిన సంఘటనలు ప్రతినిత్యం కనపడుతూనే ఉన్నాయని, అయితే ఈ ఘటనలు ప్రజా ప్రతినిధులకు మాత్రం కనపడకపోవడం విచారకరమన్నారు. ఈ గుంతల కారణంగా ఇంకా ఎన్ని కుటుంబాలు రోడ్డున పడతాయో అని ఊహించడానికి భయమేస్తుందని, ఇకనైనా ప్రచార ఆర్భాటాలను వదిలి ఈ గుంతలను పూడ్చితే ఎన్నో ప్రాణాలను కాపాడిన వాళ్ళు అవుతారని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రామాంజ నేయులు, సీపీఐ, సీపీఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరంలో కుండపోత వర్షం.. ఇబ్బందుల్లో ప్రజలు

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం పట్టణంలో తెల్లవారు జామున కుండపోత వర్షం కురిసింది. శ్రీదేవి టాకీస్ సుదర్శన్ కాంప్లెక్స్ పిఆర్టి సర్కిల్ సాయిబాబా టెంపుల్ మెయిన్ రోడ్ పుట్టపర్తి రోడ్ పలు వీధులు జల మయ్యాయి. వీధిలో డ్రైనేజీ నీరు, వర్షపు నీరు ఉప్పొంగింది. దీంతో వాహనదారులు బాటసారులు ఇబ్బందులను ఎదుర్కొన్నారు. దాదాపు మోకాలు లోతుపై వరకు నీరు ప్రవహించడంతో, టూవీలర్లు, బాటసారులు వెళ్లలేకపోయారు. ఉరుములతో కూడిన వర్షం కుండపోత వర్షంగా కురిసింది. పట్టణంలోని లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయం అయ్యాయి. మూడు రోజులుగా ఉక్కపోతతో అల్లాడుతున్న ప్రజలకు ఉపశమనం లభించింది. వర్షం నిలిచిన తర్వాత ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎండవేయడమే అధికమైంది. మరో రెండు రోజులపాటు వాతావరణ శాఖ తెలిపిన విధంగా వర్షాలు అధికంగా ఉంటాయన్న సమాచారంతో ప్రజలు అప్రమత్తమ వుతున్నారు. ఎటుచూచిన భారీగా వర్షపు నీరుతో పాటు కాలువలోని నీరు రావడం నడవడానికి ఇబ్బందికరంగా మారింది. పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు మరో దారిన పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇదే వాన జూన్ నెలలో వచ్చి ఉంటే రైతులు వేరుశనగ పంటకు సిద్ధం అయ్యేవారని పలువురు రైతులు తెలుపుతున్నారు. పట్టణంలోని పలు వార్డులలో పూర్తిగా ఇళ్లల్లోకి చేరడంతో కుటుంబ సభ్యులు ఇబ్బందులకు గురయ్యారు.

రూ.2.50 లక్షల నష్టం.. పట్టణంలోని నేసే పేటలో ఎస్ ఎల్ సిల్క్ హౌస్‌లో కుండపూత వర్షానికి సిల్క్ హౌస్ మేడ పైన ఉన్న వర్షపు నీరు వెళ్లే పైపు బ్లాక్ కావడంతో, విధి లేని పరిస్థితుల్లో వర్షపు నీరు పాఫ్ వాటర్ పైన పడటంతో, క్రింద పడిన తక్షణమే దాదాపు 100 చీరలు పూర్తిగా నానిపోయాయని సిల్క్ హౌస్ యజమాని సుధాకర్ తన బాధను వ్యక్తం చేశారు. 700 చీరలలో నూరు చీరలు పూర్తిగా నాటడం వల్ల నాకు నష్టం వాటిల్లిందన్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఎమ్మెల్యే, మంత్రి సత్య కుమార్ యాదవ్ దృష్టికి ఎండీఏ కూటమి నాయకులు, పీఏలు సమాచారాన్ని తెలియజేశారు. వర్షం నీరు నిల్వకుండా చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్‌కు మంత్రి ఫోన్ ద్వారా ఆదేశం రావడంతో, హుటాహుటిన మున్సిపల్ సానిటరీ సెక్షన్ సిబ్బంది పనులను చేపట్టారు. గత ప్రభుత్వ హయాంలో శ్రీదేవి థియేటర్లో రోడ్డులో పెద్ద కాలువను చిన్న కాలువగా చేసి, వార్డు ప్రజలను ఇబ్బంది పెట్టారు. అప్పటి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, అప్పటి కమిషనర్, అప్పటి ఇంజనీరింగ్ అధికారులు కూడా పట్టించుకోకపోవడంతో తమ ఇళ్లలోకి నీరు చేరిందని జనం గగ్గోలు పెట్టారు.

రైతుల విషయంలో పార్టీలు చూడటం తగదు

- విద్యుత్ సమస్యలతో వస్తే.. డబ్బులు డిమాండ్ చేస్తే ఎలా..?
- అధికారులపై ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం

విశాలాంధ్ర-రాప్తాడు : వరుస కరవు, పంట నష్టాలు ఎదుర్కొంటున్న రైతుల విషయంలో రాజకీయాలు చూడడం తగదని అధికారులపై రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. 2వ రోజు కనగానపల్లి ఎంపీడీఓ కార్యాలయం లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల వ్యాప్తంగా ఉన్న ప్రజలు, ముఖ్యంగా రైతులు పెద్దఎత్తున తరలివచ్చి ఇన్ పుట్ సబ్సిడీ, రైతు భరోసా విషయంలో టీడీపీకి అనుకూలం గా ఉన్నారని తమ పేర్లు నమోదు చేయలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి.. తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్హత ఉన్న ప్రతి రైతుకు పథకాలు అందాలన్నారు. విద్యుత్ సమస్యల విషయంలో ఏఈ ప్రతి పనికి డబ్బు డిమాండ్ చేస్తున్నారని రైతులు చెప్పడంతో సంబంధిత అధికారిపై మండిపడ్డారు. పద్ధతి మార్చుకోకపోతే.. సీఎండీకి ఫిర్యాదు చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. భూ అక్రమాలు, పెన్షన్లు, రేషన్ కార్డులు, రోడ్డు సమస్యలు పెద్ద ఎత్తున వచ్చాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ వైసీపీ నాయకుల భూదాహం వలన ఎంతో మంది సామాన్యులు ఇబ్బంది పడ్డారని, ఇలాంటి అక్రమాలకు నాడు కొందరు అధికారులు కూడా సహకరించారన్నారు. వీటిన్నింటినీ పరిష్కారిస్తామని.. ఇందుకు కొంత సమయం పడుతుం దన్నారు. అలాగే అర్హులకు రేషన్ కార్డులు, పింఛన్లు అందిస్తామన్నారు. త్వరలో రూ.3.60కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణం చేపడతామన్నారు. అధికారులు నిజాయితీగా ప్రజలకు, రైతులకు సేవలందించాలన్నారు. ఎవరైనా ఇబ్బందులు పెడితే. చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ అలివేలమ్మ, తహశీల్దార్ రమాదేవి, కన్వీనర్ యాతం పోతులయ్య, వేపకుంట సుధాకర్ పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ గ్రామీణ అభివృద్ధి శాఖ చైర్మన్‌గా ఎంపీ పార్థసారథి..

విశాలాంధ్ర-పెనుకొండ : కేంద్ర ప్రభుత్వ గ్రామీణా అభివృద్ధి శాఖ దిశా డివిజన్ వారు ప్రతి జిల్లాలో జిల్లా అభివృద్ధి, సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటి చైర్ పర్సన్‌లను నియ మించారు. కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలను, వివిధ పథకాలను సరైన సమయం లో పూర్తి చేయడం, సమర్థ వంతంగా అమలు చేయడం మొదలైన అంశాలను జిల్లా అభివృద్ధి, సమన్వయ పర్యవేక్షణ కమిటి చైర్ పర్సన్ నిర్వహిస్తారు. శ్రీ సత్యసాయి జిల్లాకు బికె పార్థసారథిని జిల్లా అభివృద్ధి, సమన్వయ, పర్యవేక్షణ కమిటి చైర్ పర్సన్‌గా నియమించారు. అనంతపురం జిల్లా అభివృద్ధి, సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటికి ప్రత్యేక ఆహ్వానితులుగా పేర్కొన్నారు. వెనుకబడిన తరగతులకు సంబంధిచిన పథకాలు వారికి అందేలా చూడడం, ఆ పథకాలు, కార్యక్రమాలను పర్యవేక్షించడం జిల్లా అభివృద్ధి, సమన్వయ,పర్యవేక్షణ కమిటి చైర్ పర్సన్ ల భాద్యత హిందూపురం ఎంపీ బీకే పార్థసారథినీ నియమిస్తున్నట్లు ఆ పథకాల బాధ్యతలను కనుక చెబుతున్నట్లు కేంద్ర అభివృద్ధి మండలి చైర్మన్ ఉత్తర్వులుజారీ చేశారు.

అకాల వర్షానికి 17 గొర్రెలు మృతి..

విశాలాంధ్ర-కదిరి: అకాల వర్షం కొంపముంచింది. మల్లయ్యగారి పల్లి తండాకు చెందిన నాగే నాయక్ చెందిన 54 గొర్రెలు మృతి చెందాయి. సోమవారం అర్ధ రాత్రి కురిసిన భారీ వర్షానికి 37 గొర్రెలు కొట్టుక పోగా 17 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. ఆరు బయట ఏర్పాటు చేసుకొన్న పాకలోకి అధిక నీటి ప్రవాహం ఒక్కసారిగా రావడంతో ఇంటిలోని బియ్యం, ఇతర వస్తువులు అన్ని నీటమునిగి పోయాయి. ఆర్డీఓ సన్నీ వంశీ కృష్ణ గ్రామానికి వెళ్లి ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు తమ కుటుంబాన్ని ఆదుకోవాలని భాదితులు కోరారు.

భారీ వర్షానికి నీట మునిగిన వరి పంట

విశాలాంధ్ర-కదిరి: కదిరి రూరల్ పరిధిలోని ఎర్రదొడ్డి తండా గ్రామానికి చెందిన వరి పంట నీట మునిగిపోయాయి. సోమవారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి వెంకటేష్ నాయక్ గారి నాయక బాలునాయక్, రమణా నాయక్, గణేష్ నాయక్ చెందిన వరి నారు పూర్తిగా నీట మునిగి పోయిందని, వ్యవసాయ అధికారులు తమకు జరిగిన నష్టాన్ని ప్రభుత్వానికి నివేదించి నష్ట పరిహారం అందించాలని కోరారు.

యూనివర్శిటీ ప్రయాణంలో కాన్వొకేషన్ ఒక మైలురాయి...

విశాలాంధ్ర-గోరంట్ల: మండలంలోని కమ్మల వాండ్ల పల్లి వద్ద గల (బెస్ట్)భారతీయ ఇంజినీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ యూనివర్సిటీ కాన్వొకేషన్ వేడుకను ఘనంగా నిర్వహించారు. భారతీయ ఇంజనీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ యూనివర్సిటీలో రెండవ స్నాతకోత్సవ వేడుకను జరుపుకొన్నారు, విశ్వవిద్యాలయ ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచిందనీ పేర్కొన్నారు. అకడమిక్ ఎక్సలెన్స్ పట్ల విశ్వవిద్యాలయం నిబద్ధతను ప్రదర్శించారు. చీఫ్ గెస్ట్ శౌర్య దోవల్ గ్రాడ్యుయేట్‌లకు పట్టాలను సర్టిఫికెట్లను అందజేశారు,శౌర్య దోవల్ జీ.వాస్ ఫెలో, టార్చ్ ఇన్వెస్ట్‌మెంట్స్ ఏం డి. మరియు సీనియర్ అడ్వైజర్ - గ్రేట్ పసిఫిక్ క్యాపిటల్, యూ కే, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తన కాన్వొకేషన్ ప్రసంగంలో అతను విలువైన అంతర్దృష్టులను, అనుభవాలను పంచుకున్నారు. గ్రాడ్యుయేట్‌లను వారి జీవితంలో కొత్త శిఖరాలను చేరుకోవడానికి అవగాహన కల్పించారు, అతను విజయాన్ని సాధించడంలో ఆవిష్కరణ, కృషి మరియు అంకితభావం ప్రాముఖ్యతను నొక్కి చెప్పాడు. యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ బెస్ట్ ఇంక్యుబేషన్ సెంటర్‌ను ప్రారంభించారు. ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడమీ (ఇన్సా) ప్రెసిడెంట్, ఐ ఐ టి కాన్పూర్‌లో చైర్మన్ ప్రొఫెసర్ మరియు భారత ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం (డీఎస్‌టి) మాజీ కార్యదర్శి ప్రొఫెసర్ అశుతోష్ శర్మ కీలకోపన్యాసం చేశారు. అతను తన నైపుణ్యాన్ని పంచుకున్నాడు, గ్రాడ్యుయేట్‌లను వారి సంబంధిత రంగాలలో రాణించడానికి ప్రేరేపించారు, ఆర్థిక వృద్ధి, అభివృద్ధిని నడపడంలో సైన్స్ మరియు టెక్నాలజీ యొక్క ప్రాముఖ్యతను వివరించారు, విశ్వవిద్యాలయం చైర్మన్ భరత్ లాల్ మీనా (రిటైర్డ్ ఐ ఏ ఏస్), గ్రాడ్యుయేట్‌లు సాధించిన విజయానికి అభినందనలు తెలుపుతూ ప్రసంగించారు, ఛాన్సలర్, డాక్టర్ రూపా వాసుదేవన్ అధ్యక్ష ఉపన్యాసం చేస్తూ, ప్రతిభావంతులైన మరియు నైపుణ్యం కలిగిన నిపుణులను తయారు చేయడంలో విశ్వవిద్యాలయం యొక్క నిబద్ధతను వెల్లడించారు, వైస్ ఛాన్సలర్ డాక్టర్ సుబ్రహ్మణ్య యడపదితాయ విశ్వవిద్యాలయం సాధించిన విజయాలు మరియు పురోగతిని ఎత్తిచూపుతూ విద్యా వార్షిక నివేదికను సమర్పించారు. ముఖ్య అతిథి శౌర్య దోవల్ 242 మంది గ్రాడ్యుయేట్‌లకు పట్టాలను ప్రదానం చేసి, వారి విద్యా ప్రయాణానికి ముగింపు పలికారు, ఈ వేడుక యూనివర్సిటీ ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని గుర్తించిందన్నారు, ఈ కార్యక్రమంలో రిజిస్టర్ జయప్రకాష్, బీజేపీ మండల అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి బోయ లక్ష్మీనారాయణతో పాటు ప్రముఖులు విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో చేనేత కూలి మృతి

విశాలాంధ్ర-గోరంట్ల: విద్యుత్ షాక్ తో చేనేత పవర్ లూమ్స్ మగ్గాల షిఫ్టింగ్ తొలగించడానికి వచ్చిన కూలి విద్యుత్ షాక్‌తో మృతి చెందిన సంఘటన గోరంట్ల పట్టణంలో చోటు చేసుకుంది. సిఐ బి.శేఖర్ తెలిపిన వివరాల మేరకు... గోరంట్ల పట్టణం కట్టా రామచంద్ర అను చేనేత మగ్గా యజమాని రెండు మగ్గాలను తమిళనాడు కు చెందిన ఒక వ్యక్తికి విక్రయించాడు. వాటిని (ఇప్పి) షిఫ్టింగ్ చేయడానికి హిందూపురం పట్టణం మగ్గాల షిఫ్టింగ్ ఫిట్టింగ్ యజమానికి ఒప్పించారు. దీంతో ఎనిమిది మంది కూలీలు గోరంట్లకు వచ్చి సోమవార రాత్రి దాదాపు 11.30 గంటల సమయంలో మగ్గాలను తొలగిస్తున్న సందర్భంలో చాకుతో మేళాపురంకు చెందిన గౌస్ పీర్(28)అను కూలీ కరెంట్ వైరును కత్తిరిస్తుం డగా మగ్గం పైన మరో వ్యక్తి నిలబడి మెయిన్ స్విచ్చు తగలడంతో ఒకసారిగా గౌస్ పీర్ చేతి వేలికి కరెంట్ షాక్ తగిలి కింద పడ్డాడు. దీంతో వెంటనే స్థానిక ప్రభుత్వా సుపత్రికి తరలించారు. చికిత్సలు అందిస్తుండగా పరిస్థితి విషమించి మృతి చెందాడు. మృతుడి తండ్రి మహబూఫీరా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టన్ నిమిత్తం పెనుగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఇంటికి పెద్దదిక్కుగా కుటుంబాన్ని పోషిస్తున్న కుమారుడు మృతి చెందడంతో వృద్ధ దంపతులు కన్నీళ్లపరెంత మయ్యారు. ప్రభుత్వం బాధితకుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతున్నారు.

జాతీయ పతాకాల పంపిణీ ..

విశాలాంధ్ర-ధర్మవరం: ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పట్టణస్థలోని 13వ వార్డు ప్రజలకు, పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల కు దాదాపు 300 జాతీయ పతాకాలను బీజేపీ పట్టణాధ్యక్షులు డిష్ రాజు పంపిణీ చేశారు. జాతీయ పతాకం విశిష్టత, ఆగస్టు 15 ప్రాధాన్యతను ప్రజలకు విద్యార్థులకు వివరించారు. ఈనెల 13వ తేదీ నుండి 15వ తేదీ వరకు స్థిరంగా కార్యక్రమాన్ని ప్రతి ఇంట నిర్వహించాలని తెలిపారు. ప్రతి ఒక్క ఇంటి పైన ఈ జాతీయ పతాకమును ఎగురువేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యువమోర్చా అధ్యక్షుడు బండగ హరి, ధర్మవరం అసెంబ్లీ కో కన్వీనర్ చట్టా నారాయణస్వామి, సీనియర్ నాయకులు పల్లా గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో చేనేత కార్మికుడు మృతి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని శివరామ నగర్‌లో నివసిస్తున్న ఓలేటి రమేష్ నాయుడు అనే చేనేత కార్మికుడు (44) గుండెపోటుతో మృతి చెందాడు. మండల పరిధిలోని ఓబుల నాయన పల్లి గ్రామం నుండి గత ఐదు సంవత్సరాల కిందట రమేష్‌నాయుడు ధర్మవరానికి వచ్చి చేనేత కార్మికుడిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. అయితే మంగళవారం ఉన్నపలంగా చాతి నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు స్థానిక ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యం అందించుకున్న తర్వాత మెరుగైన వైద్యం కోసం అనంతపురానికి వెళ్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందాడు. మృతునికి భార్య ఓలేటి ప్రభావతి, కుమార్తె మేఘన, కుమారుడు సాయి కుమార్ ఉన్నారు. మేఘన బెంగళూరులో బీటెక్ ప్రథమ సంవత్సరం చదువుతోందని, కుమార్తె విజయవాడలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడని తెలిపారు. ఈ కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

ఇళ్లల్లోకి చేరిన వర్షపు నీరు..

కాలువను కబ్జా చేయడం వల్లే ఈ పరిస్థితి అంటున్న బాధితులు

విశాలాంధ్ర-తనకల్లు : మండల పరిధిలోని నల్లగుట్లపల్లిలో భారీ వర్షానికి ఇళ్లలోకి నీరు చేరుకుని లక్షల్లో నష్టం వాటిల్లింది. కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, కాలువను కబ్జా చేయడంతో పాటు కాలువ మీదుగా ఇంటి నిర్మాణాలు చేపట్టడమే అన్నారు. అధిక వర్షాలు వచ్చినప్పుడు ఇళ్లల్లోకి నీరు చాలాసార్లు వచ్చి నష్టపోయామని, ఎన్నిసార్లు అధికారులకు విన్నవించిన ఎవ్వరూ పట్టించుకోవడం లేదని కాలనీవాసులు అంటున్నారు. సి జి ప్రాజెక్టు నిర్మాణం అయినప్పుడు నుండి అక్కడనుండి నీరు జమ్ము చెరువులోనికి వచ్చి జమ్ము చెరువు ద్వారా ఏర్పాటు చేసిన కాలువ లోనికి ప్రవేశించి ప్రధాన కాలువలోకి కలిసి వెళ్లేవని, ఆ కాలువను కబ్జా చేయడంతో ఆ నీరంతా ఊరిలోకి ప్రవేశించి ఇళ్లల్లోకి వస్తున్నదన్నారు. అధిక వర్షాలు వచ్చినప్పుడల్లా ఇళ్లల్లో వస్తువులతో పాటు అన్ని కోల్పోతున్నామని. తక్షణమే కాలువను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. కరీముల్లా, అమీర్ భాష, మహమ్మద్ తోపాటు పది ఇళ్లల్లోకి నీరు వచ్చి సర్వం కోల్పోయిన వారిలో ఉన్నారు.

రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ రోడ్, ఓల్డ్ శ్రీరామ్ చిట్స్ ఆఫీస్ బిల్డింగులు ఈనెల 14వ తేదీ బుధవారం ఉదయం 9:00 నుండి మధ్యాహ్నం రెండున్నర గంటల వరకు రక్త బంధం ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరమును నిర్వహిస్తున్నట్లు రక్త బంధం ట్రస్ట్ కన్నా వెంకటేష్, ఉదయ్ కుమార్, జయప్రకాష్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచ అవయవ దాన దినోత్సవం, స్వాతంత్ర దినోత్సవంను పురస్కరించు కొని ఈ రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఈ రక్తదాన శిబిరం ఎంతగానో ఉపయోగ పడుతుందని తెలిపారు. 18 నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్నవారు స్త్రీ పురుషులు ఎవరైనా కూడా రక్తదానం చేయవచ్చునని, ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయొచ్చన్నారు. రక్తదానం చేయువారు 9391553146, 9052931010లకు సంప్రదించాలని కోరారు.

క్రీడా శిక్షణను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-ధర్మవరం: ఆర్డీటీ ద్వారా ఇస్తున్న క్రీడా శిక్షణను క్రీడాకారులు సద్వినియోగం చేసుకున్నప్పుడే మంచి భవిష్యత్తు ఉంటుం దని ఆర్డీటీ రీజినల్ డైరెక్టర్ ప్రమీల తెలిపారు. మంగళవారం ప్రమీల మాట్లాడుతూ పట్టణంలోని గుట్ట కింద పల్లెలో గల ఆర్డీటీ ఆధ్వర్యంలో రూరల్ ఏరియాలో గల బాలికల్లో క్రీడా ప్రతిభ వెలికితీసేందుకు గ్రామీణ బాలికల అథెంటిక్స్ మీట్ నిర్వహించామన్నారు. ఈ పోటీలలో ధర్మవరం ప్రాంతంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలను పాల్గొన్నారని, ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలిచిన బాలికలు అనంతపురం కేంద్ర స్థాయిలో జరిగే పోటీలలో పాల్గొంటారని తెలిపారు. చదువుతోపాటు క్రీడలలో కూడా మంచి నైపుణ్యాన్ని పెంపొందించినప్పుడు క్రీడా కోటాలో మంచి ఉద్యోగం కూడా లభిస్తుందని వారు తెలిపారు. సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏటిఎల్ శ్రీనివాసులు, కోచ్‌లు రాజశేఖర్, ప్రుధ్వి, అనిల్, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు, హెడ్మాస్టర్లు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

విధులు బాధ్యతతో నిర్వహించాలి

విశాలాంధ్ర-ధర్మవరం: విధుల పట్ల బాధ్యతతో వ్యవహరించినప్పుడే ప్రజల వద్ద మంచి మంచి పేరు లభిస్తుందని డిప్యూటీ ఎన్ఫోర్సుమెంట్ బ్యూరో విజయ శేఖర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎస్బీ పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు కేసుల రికార్డులను, ప్రాపర్టీని తనిఖీ చేసి వాటి పరిష్కార సూచనలను తెలియజేశారు. అక్రమ మద్యం, నాటుసారా, గంజాయి లాంటి మత్తు పానీయాల క్రయ, విక్రయాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని, నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు గంజాయి వినియోగం వల్ల కలిగే నష్టాలు, చట్టపరమైన కేసుల వివరాలను అవగాహన కల్పించాలన్నారు. గంజాయి, అక్రమ మద్యం అమ్మకాలు జరిగిన ఎడల ప్రజలు ఎస్‌బీ పోలీస్ స్టేషనుకు సమాచారం అంచాలని కోరారు. కార్యక్రమంలో సేబ్ ఇన్‌స్పెక్టర్ గురు ప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ లలితా నాట్య కళానికేతన్‌కు అవార్డులు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లలిత నాట్య కళా నికేతన్ గురువులు బాబు బాలాజీ, కమల బాలాజీ, రామ లాలిత్యలు గత కొన్నేళ్లుగా తమ నాట్య ప్రదర్శనను నలుమూలల ప్రదర్శించి ఎంతో మంచి గుర్తింపును పొందుతూ, అవార్డులతో పురస్కారం కూడా పొందుతున్నారు. రాష్ట్రంలోనే ధర్మవరం పేరును ఇనుబడింప చేస్తున్నారు. ఇందులో భాగంగా ఇటీవల వారణాసి లోని ఆంధ్ర భవన్లోని అయోధ్యలోని వైదేహి మందిలోనూ శ్రీ వాగ్దేవి వారు నిర్వహించిన నృత్య ఉత్సవాలలో శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం శ్రీ లలిత నాట్య కళానికేతన్ గురువులు బాబు బాలాజీ కమలా బాలాజీ గ్రామ నాళిత్యాలు తమ నృత్య కళ ప్రదర్శించి, నాట్య కౌముది అవార్డు, అయోధ్య రామ అవార్డులు కైవసం చేసుకున్నారు. అదేవిధంగా ఈ లలిత నాట్య కళాని గతంలో శిక్షణ పొందుతున్న 27 మంది విద్యార్థిని విద్యార్థులు కూడా తమ నాట్యంలో తమ ప్రతిభను చూపించి వారణాసి శివగంగా అవార్డులను, అయోధ్యలో బాలరామయ్య అవార్డులను పొంది ధర్మవరంనకు వన్నె తెచ్చారు. వారణాసిలో ఎమ్మెల్యే శ్రీ వాత్సవ్ చేతుల మీదుగా, అయోధ్యలో వల్లభ స్వామీజీ చేతులమీదుగా అవార్డులు పొందడం మాకెంతో తృప్తిని, సంతోషాన్ని ఇచ్చిందని గురువులు బాబు బాలాజీ, కమలా బాలాజీ, రామ లాలిత్యలు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని నాట్య కళాబృందం కళాకారులు, ధర్మవరం ప్రజలు, కళానికేతన్ గురువులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ధర్మవరంలో అత్యధిక వర్షపాతం నమోదు

ఆర్డీఓ వెంకట శివరామిరెడ్డి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలో మంగళవారం ఉదయం ధర్మవరంలో భారీ వర్షపాతం నమోదు అయినట్లు ఆర్డిఓ వెంకట శివరామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వాతావరణ శాఖ ఆదేశాల మేరకు డివిజన్ పరిధిలోని ఏడు మండలాలలో కురిసిన వర్షపాతం వివరాలను తెలియజేశారు. ధర్మవరయిం 62.4 మిల్లీమీటర్లు కాగా, కనగానపల్లిలో 4.6 మిల్లీమీటర్లు, చెన్నై కొత్తపల్లిలో 42.2 మిల్లీమీటర్లు, రామగిరి లో 46.4 మిల్లీమీటర్లు, బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ మండలాలలో వర్షపాతం కురవలేదని వారు తెలిపారు. మొత్తం ఏడు మండలాలలో 155.6 మి.మీ వర్షపాతం కురిసిదన్నారు. డివిజన్ పరిధిలో రమారమి 22.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందన్నారు. ఈనెల 14వ తేదీ కూడా అధికంగా వర్షపాతం నమోదు అయ్యే అవకాశాలు ఉన్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్ఓ గోపాల్, డీఈవో సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

బస్సులు పూర్తి కండిషన్‌లో ఉండాలి...

మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాణి

విశాలాంధ్ర-ధర్మవరం: పాటశాలల కళాశాలల బస్సులు పూర్తి కండిషన్లో ఉండాలని, అప్పుడు మాత్రమే విద్యార్థులను పిలుచుకొని రావాలని, బస్సు కండిషన్ లేకుండా రోడ్డుపైన తిప్పితే కఠిన చర్యలతో పాటు భారీ జరిమానా విధించబడునని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాణి హెచ్చరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ట్రాన్స్‌పోర్టు కమిషనర్ ఆదేశాల మేరకు పట్టణంలో పలు ప్రైవేట్ స్కూల్ బస్సులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎఫ్‌సి, పర్మిట్, డ్రైవింగ్ లైసెన్స్, టాక్స్ లేని మూడు బస్సులను వారు తనిఖీ చేస్తూ కేసులను నమోదు చేశారు. ఇటీవల రాష్ట్రంలో ప్రైవేటు బస్సులు అనుమతులు పరిమితులు లేకుండా తిరగడం, డ్రైవర్ల నిర్లక్ష్యం వల్ల విద్యార్థుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని, అలా గాకుండా చట్ట ప్రకారం మాత్రమే బస్సులు నడపాలని తెలిపారు. ప్రైవేట్ స్కూల్ అండ్ కాలేజ్ బస్సులకు అన్ని రకముల సర్టిఫికెట్లు ఉండాలని, లేనియెడల బస్సును సీజ్ చేసి, కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

21న విద్యార్థులకు పరుగు పోటీలు

విశాలాంధ్ర-కొత్తచెరువు : జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 21వ తేదీ కొత్తచెరువులోనే ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో విద్యార్థిని విద్యార్థులకు ఆత్మీయ ట్రస్ట్ ఆధ్వర్యంలో పరుగు పందెం పోటీలు నిర్వహించనున్నట్లు ట్రస్ట్ చైర్మన్ జయచంద్ర రెడ్డి తెలిపారు. కొత్తచెరువు, పుట్టపర్తి, బుక్కపట్నం మండలాలకు చెందిన ప్రభుత్వ పాఠశాలల్లో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు అండర్ 14, అండర్ 17 విభాగాల్లో, పరుగు పందెం పోటీలు, 100 మీటర్స్, 200 మీటర్లు స్థాయిలో పోటీ నిర్వహిస్తామన్నారు. ప్రతి పాఠశాల నుండి బాలికల విభాగంలో గనిష్టంగా 8 మంది బాలుర విభాగంలో 8 మంది చొప్పున ఒక్కొక్క పాఠశాల నుండి 16 మంది విద్యార్థులు మాత్రమే పాల్గొనాలన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, బుధవారం 14, ఆగస్టు 2024

15న మెగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-గుత్తి: పట్టణంలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా గుత్తి పోలీస్ స్టేషన్ లో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నామని గుత్తి ఇంచార్జ్ సీఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్ఐ నబి రసూల్ పత్రిక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా గుత్తి ఇంచార్జ్ సిఐ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డిఎస్పి సూచనల మేరకు ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం రోజున మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నామని, గుత్తి పట్టణ, మండల ప్రజలు ప్రతి ఒక్కరు పాల్గొని రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని, ముఖ్యంగా యువత ముందుకు రావాలని సిఐ రాజశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐ రాజశేఖర్ రెడ్డి,ఎస్సై నబీ రసూల్ పాల్గొన్నారు.

పత్తి పంటను పరిశీలించిన జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలోని నాచేపల్లిలో రైతు శివకుమార్ వేసిన పత్తి పంట పొలాన్ని పుట్టపర్తి డాట్ సెంటర్ సైంటిస్ట్ డాక్టర్ రామసుబ్బయ్య, ఏడిఏ శ్రీకృష్ణమీనన్ పరిశీలించారు. అనంతరం గ్రామ రైతులతో సమావేశం నిర్వహించి పత్తి, కంది, వేరుశనగ, మొక్కజొన్న పంటలోని యాజమాన్య పద్ధతి అదేవిధంగా అదేవిధంగా సస్యరక్షణ పై అవగాహన నిర్వహించారు. ఈ క్రమంలో వారు మాట్లాడుతూ ప్రస్తుత తడి వాతావరణ పరిస్థితుల వల్ల పత్తి పంటలో మచ్చ తెగులు ఆశించే అవకాశం ఉందని, అందుకోసం కార్బెండజం ఒక గ్రాము లేదా సాఫ్ రెండు గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేసి 60 రోజుల మరియు 90 రోజుల వ్యవధిలో 35 కిలోల యూరియా మరియు 15 కిలోల పొటాషను పైపెచ్చుగా వేయాలని, కంది పంటలో మొక్కకి మొక్కకి మధ్య దూరం 20 సెంటీమీటర్ ఉండేలాగా చూసుకొని, బలహీనమైన మొక్కల్ని తీసివేయాలన్నారు. మొక్కజొన్న పంటలో 25 నుంచి 35 రోజుల పంట కాలంలో అదేవిధంగా 50 రోజుల వ్యవధిలో 60 రోజుల వ్యవధిలో 50 కిలోల యూరియా ఒక ఎకరాకు వేయవలసినదిగా 60 రోజుల పంట కాలంలో యూరియాతో పాటు పొటాష్ 25 కిలోలు ఒక ఎకరాకు చొప్పున వేయాలని, వేరుశనగ పంటలో మచ్చ తెగులు ఆశించకుండా హెక్సాకోనజోల్ 2ఎం ల్ కు 1 ఒక్క లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. ఖరీఫ్ 2024 ఆర్థిక సంవత్సరంలో పంట వేసిన రైతులు రైతుల వివరాలను ఈ పంట యాప్ లో తప్పనిసరిగా నమోదు చేసి ఈ పంట పైన రైతు సేవా కేంద్రం అధికారులకు పంట నమోదు చేసే విషయంలో ఎటువంటి తప్పిదాలను చేయకుండా పంట వేసిన ప్రతి రైతు యొక్క వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు.

బాలికలకు పరిశుభ్రతపై అవగాహన

విశాలాంధ్ర-బొమ్మనహాల్: మండల కేంద్రమైన బొమ్మనహాళ్లోని జూనియర్ కళాశాలలో బొమ్మనహాల్ వైద్యాధికారి మల్లేశ్వరి కళాశాలలో చదువుతున్న బాలికలకు శనివారం కౌమర బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కౌమార దశలో బాలికల్లో జరిగే శరీరక మార్పులు, మానసిక మార్పులలో ఋతుస్రావం ప్రక్రియ గురించి అందులో పాటించవలసిన పరిశుభ్రత అంశాలను వివరించారు. అదేవిధంగా కేజీబీవీ లోని రైడ్స్ సంస్థ ఆధ్వర్యంలో హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది అని విషయాలపై తెలిపారు. బాలికలు 18 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహాలు చేసుకోవాలని ప్రిన్సిపాల్ మోహన్ కుమార్ అన్నారు. బాల్యవివాహాలు వల్ల తల్లి ఆరోగ్యం మీద విష ప్రభావాన్ని చూపుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపల్ కమలమ్మ, మోహన్ కుమార్, మేనేజర్ మహేష్, అధ్యాపకులు సుబ్బరాయుడు, ఆదిరాముడు, శంకర్ లింగ, వరలక్ష్మి, స్వప్న వైద్య సిబ్బంది రుక్మిణి,యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన పాఠశాల కమిటీ సభ్యులు

విశాలాంధ్ర-రాప్తాడు : నియోజకవర్గ కేంద్రం రాప్తాడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల కమిటీ చైర్మన్ గంజి లక్ష్మీదేవి, వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మోడల్‌స్కూల్ కమిటీ చైర్మన్ ఎస్.నాగరత్న, వైస్ చైర్మన్ ఏ. రామకృష్ణ స్థానిక పంచాయతీ నాయకులతో పాటు అనంతపురం క్యాంప్ కార్యాలయంలో గౌరవపూర్వకంగా ఎమ్మెల్యే పరిటాల సునీతకు పుష్పగుచ్చాలు అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ పంపు కొండప్ప, సర్పంచ్ సాకే తిరుపాలు, సాకే జయరాముడు, జూటూరు రామకృష్ణ, దండు మురళి, సాకే అనిల్, దండు నరేంద్ర, గంగాధర్, వరికూటి రవి, శేషాద్రి గౌడ్ తదితరులు ఉన్నారు.

సర్పంచ్‌లకు రెండో రోజు శిక్షణ

విశాలాంధ్ర-కూడేరు: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు గ్రామపంచాయతీ సర్పంచ్‌లకు రెండవ రోజు శిక్షణ కార్యక్రమం జరిగినది. గ్రామ పంచాయతీ సర్పంచ్‌లకు పంచాయతీ కార్యదర్శులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా రెండ్ రోజు పారిశుధ్యం, ఘన వ్యర్థాలు నిర్వహణ పై క్షేత్ర స్థాయి పర్యటన లో భాగంగా కూడేరు ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ ను సందర్శించడం జరిగింది. పారిశుధ్యం, ఘన వ్యర్థాల నిరవహణ, వేస్ట్ కలక్షన్ ప్రాసెస్, వేస్ట్ మేనేజ్మెంట్ ప్రాసెస్, వర్మి కంపోస్ట్మార్కెటింగ్ విధానాలపై క్షేత్ర స్థాయి పరిశిలనలో క్లాప్ మిత్రాలతో అవగాహన కల్పించడంలో భాగంగా శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నాగభూషణ్ రెడ్డి, ఈవోపిఆర్ అండ్ ఆర్‌డి లక్ష్మి నరసమ్మ , ట్రైనర్లుగా పంచాయతీ కార్యదర్శులు మురళీకృష్ణ ,పవనకుమారి, రఘురాం, మండలంలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు .

గుర్రాల తరలింపుపై రైతుల హర్షం

విశాలాంధ్ర-పుట్టపర్తి: పుట్టపర్తి పరిధిలోని వీధి గుర్రాలను మహారాష్ట్రకు తరలించి నందుకు రైతుల హర్షం వ్యక్తం చేశారు. బ్రాహ్మణపల్లి పరిసర ప్రాంతాలలో గుర్రాలు ఫిర్యాదు చేసినందుకు అనిమల్ క్రైమ్ కంట్రోల్ జిల్లా అధికారి కార్తీకా నాయర్ మహారాష్ట్రకు తరలించారు. పంట పొలాలు నాశనం చేస్తున్న రైతులు గుర్రాలు హింసిస్తున్నారని, ఆమె చెలించి పోయి వాటి పోషణ నిమిత్తం జిల్లా ఎస్పీ రత్న, అనిమల్ హస్బెండరీ జెడి సుభదాస్, పట్టణ డిఎస్పి వాసుదేవన్ల సహకారంతో ట్రస్టుకు పంపించారు. ఏడు గుర్రాలను మహారాష్ట్రలోని రాయిగడ్ దగ్గర కలోటి అనిమల్ ట్రస్ట్ కు తరలించినందుకు చుట్టుపక్కల ప్రాంతాల రైతులు హర్షం వ్యక్తం చేశారు.

కేరళ వరద బాధితుల కోసం విరాళాలు సేకరణ...

విశాలాంధ్ర-అమడగూరు: మండల కేంద్రంలో మంగళవారం సిఐటీయు జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ, కేశవ, బాబయ్య, మబ్బాషా, కుల్లాయప్ప, రంగమ్మ, సెక్టార్ లీడర్లు సరళ, రమాదేవి, సరస్వతి, సేకరణలో పాల్గొని విరాళాలను మానవతా దృక్పథంతో వీర్ల చావడి నుండి తామసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, బస్టాండ్ కూడలిలో విరాళాలను సేకరించారు. విరాళలిచ్చి కేరళ వరద బాధితుల కోసం మేము అండగా ఉంటామని 5,450 రూపాయలు సేకరించి వచ్చిన మొత్తాన్నికేరళ సహాయ నిది కి సిఐటీయు, అంగనవాడి యూనియన్ నుండి పంపుతున్నామన్నారు. ఈసహాయ, సహకారం అందించిన దాతలకు వారు ధన్యవాదాలు తెలియజేశారు.

స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు సర్పంచ్ ఆహ్వానం

విశాలాంధ్ర-గుడిబండ: గుడిబండ పంచాయతీలోని ఉపాధ్యాయులు పాఠశాలలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు స్థానిక సర్పంచ్ కరుణాకర్ గౌడ్ ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఎలాంటి ఏర్పాట్లు చేయాలనే విషయంపై చర్చించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అజహరుద్దీన్, లింగప్ప, పాల్గుణరావు, గోవిందానాయక్, అశోక్, యువ నాయకుడు యువరాజ్, గిరి తదితరులు పాల్గొన్నారు.

తహసిల్దార్ బ్రహ్మయ్యకు ఘనంగా సన్మానం

విశాలాంధ్ర-శింగనమల: శింగన మల తహసిల్దార్ బ్రహ్మయ్య, గార్లదిన్నె తహ సిల్దార్ బండారు ఈరమ్మలను కలిసి భారత రాజ్యాంగం పుస్తకాలు అందించి పూలమాలలు శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేసిన తరిమెల జై భీమ్ రామాంజనేయులు అనంతరం ఆయన మాట్లాడుతూ సశింగనమల గార్ల దిన్నె వ్యాప్తంగా భూకబ్జాదారులు చేస్తున్నటువంటి అన్యాయాలపై భూ సమస్య లపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కారం చేయాలని తహసిల్దార్లని కోరారు. ఎస్సీ ఎస్టీ బడుగు బలహీన వర్గాల వారు రకరకాల సమస్యల పైన అర్జీల పైన వచ్చిన వారిపై స్పందించి నిరుపేద కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. కార్య క్రమంలో నాయకులు కన్నంపల్లి రమేష్ కన్నంపల్లి ఓబుళపతి, సురేష్, రాము, ముకుందాపురం పుష్పరాజు, దిలీప్ , శ్రీరాముల పాల్గొన్నారు

ముదిగుబ్బలో హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీ

విశాలాంధ్ర-ముదిగుబ్బ: ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం మండల కేంద్రంలో హర్ ఘర్ తిరంగ భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బీజేపీ జిల్లా అధ్యక్షులు జీఎం శేఖర్, బీజెవైఎం జిల్లా అధ్యక్షుడు రవితేజ రెడ్డి, ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ యాదవ్, బిజెవైఎం రాష్ట్ర కార్యదర్శి అజేష్ యాదవ్, ముదిగుబ్బ బీజేపీ మండల కన్వీనర్ సోమల ప్రకాష్ నాయుడు హాజరయ్యారు.. జీఎం శేఖర్ మాట్లాడుతూ పదేళ్లలో దేశం ఎంతో అభివృద్ధి చెందిందని, ప్రపంచదేశాలు మన భారతదేశం వైపు చూసేలా పాలన జరిగిందన్నారు. దశాబ్దాలుగా మిగిలిఉన్న 370 ఆర్టికల్‌ని ఎత్తివేసి జమ్మూ కాశ్మీర్‌కి పాలన వైపు చూపించిన చరిత్ర మనది అన్నారు. దేశం కోసం నేటికీ పోరాడుతూ అమరులైన జవాన్‌లు కానీ నాటి మహనీయులును గుర్తు చేసుకుంటూ వారి త్యాగాలకు ప్రతీకగా జరుపుకునేది హర్ ఘర్ తిరంగ అని తెలియజేశారు. కార్యక్రమంలో బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బాలగోపాల్, గంగాధర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి నయీమ్ అహ్మద్, గడ్డం మోహన్, రమేష్ రెడ్డి, రాజా, నాగేంద్ర, మోహన్, చినవెంగముని, నాగరాజు, శ్రీనివాసులు, రెడ్డెప్ప, సాయి, దేవుడు నాయక్, శ్రీన నాయక్, ప్రసాద్, చంద్రమోహన్, ఆది, సూరి తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు శూన్యం



విశాలాంధ్ర-శింగనమల : మండల వ్యాప్తంగా దోమలు అధికంగా ఉన్నందున విష జ్వరాలు, అతిసార, సీజనల్ వ్యాదులు తీవ్రంగా ఉన్నాయి. పంచాయతీ అధికారులు విష జ్వరాలు, డయేరియా నివారించడానికి పారిశుద్ధం మీద దృష్టి పెట్టాలని ప్రత్యేక సమావేశాలు పెట్టి ప్రకటనలిచ్చు కుంటున్నారే తప్ప ఆచరణలో ఎక్కడ సాధ్యం కాలేదని వ్యాదులు ప్రభల కుండా బ్లీచింగ్ పౌడర్ చల్లడం. ప్యాగింగ్ ఇలాంటివి మండల స్థాయి అధికారులు గ్రామాలలో ఎక్కడా చేయలేదని, జిల్లా స్థాయి అధికారులు ఆదేశించినప్పటికీ పంచాయితీ కార్యదర్శు ల్లో ఏమాత్రం చలనం లేదని, గ్రామాల్లో దోమల వల్ల ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారని, వీటిని అరికట్టేందుకు ఏమాత్రం చర్యలు తీసుకోకపోవడం శోచనీయమని గ్రామాలలో ప్రజలు వాపోతున్నారు, గ్రామాలలో బ్లీచింగ్ పౌడర్ ఎక్కడ చెల్లిన పాపాన పోలేదని, బ్లీచింగ్ పౌడర్ దిగుమతి కాలేదనడం బాధాకరమని, జిల్లా స్థాయి అధికారుల ఆదేశాలన్నప్పటికీ మండల గ్రామస్థాయి అధికారులు ప్యాగింగ్ మిషన్ ద్వారా పొగ, డ్రైనేజీ కాలువలలో స్ప్రే చేసి దోమల నివారించడానికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని, ప్రజల బాగోగులపై ప్రభుత్వం ఎంత శ్రద్ధ తీసుకుందో అర్థమయిపోతోందని,ఇంట్లో ఈగల మోత బయట పల్లకీల మోత అన్నట్లు ప్రభుత్వ అధికారుల తీరు ఉన్నదని, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,పేరుకుమాత్రమే ప్రకటనలని, గ్రామ పంచాయితీలలో సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు శూన్యమని,గ్రామాలలో ఈగల బెడద ఎక్కువగా ఉందని, నెల రోజుల నుండి తీవ్ర జ్వరాలు, విరేచనాలు పెరగడం వల్ల రోగుల అధికమవుతున్నారని, తక్షణమే నివారణ చర్యలు తీసుకో వాలని ప్రజలు కోరుతున్నారు.

జాతి ఐక్యతను చాటేందుకు ప్రతి ఒక్కరూ ముందడుగు వేయాలి- ఎంపీడీవో సాల్మన్

విశాలాంధ్ర-రాప్తాడు: భారతజాతి ఐక్యతను చాటేందుకు ప్రతిఒక్కరూ కలిసికట్టుగా ముందడుగు వేద్దామని ఎంపీడీఓ సాల్మన్ పిలుపునిచ్చారు. స్వాతంత్ర ఉత్సవాల సందర్భంగా మంగళవారం రాప్తాడు జడ్పీహెచ్ఎస్ లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం శిలాఫలకం ఆవిష్కరించి జాతీయ జెండాను ఎగురవేశారు. ఎంపీడీఓ మాట్లాడుతూ ఆంధ్రుడైన పింగళి వెంకయ్య రూపొందించిన జాతీయ జెండాను మనమందరం గౌరవించాలని, దేశభక్తి కలిగి ఉండాలన్నారు. నాడు 38 కోట్ల భారతీయులను ఒక్క తాటిపై తీసుకువచ్చింది ఈ జాతీయ జెండానేనన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమ పోరాటాన్ని గుర్తు చేసుకుంటూ ప్రతిఒక్కరిలోనూ జాతీయతా భావం, ఐకమత్యం, జాతీయ సమగ్రత పెంపొందాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం సాంబశివుడు, సర్పంచ్ సాకే తిరుపాలు, టీడీపీ మండల కన్వీనర్ పంపుకొండప్ప, వీడీ కేశవమూర్తి, స్కూల్ కమిటీ చైర్మన్ గంజి లక్ష్మీదేవి, వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మాజీ కన్వీనర్ సాకే నారాయణస్వామి, సాకే జయరాముడు, వీ ఏపీఓ సావిత్రి, ఈసీ మురళి, టెక్నికల్ అసిస్టెంట్ నాగరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ తలారి శివ, దండు మురళీ, గేట్ సత్తి, దేవర శ్రీరాములు, గాలి లక్ష్మీనారాయణ, డీలర్లు దండు నరేంద్ర, వరికూటి రవి, విద్యార్థులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు

విశాలాంధ్ర-గుడిబండ: బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని గుడిబండ ప్రాజెక్ట్ మహిళా శిశు సంక్షేమ అభివృద్ధి అధికారి పద్మావతి అన్నారు. మంగళవారం మండలంలోని జంబులబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్.డి.టి సంస్థ ఆధ్వర్యంలో మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో "బాలికలను చదివిద్దాం-బాలికలను రక్షిద్దాం" అనే కార్యక్రమం ఆర్ డిటి మహిళా విభాగం టీం లీడర్ ఆదినారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా గుడిబండ ప్రాజెక్ట్ మహిళా శిశు సంక్షేమ అభివృద్ధి అధికారి పద్మావతి, ఆర్‌డిటి మడకశిర రిజినల్ డైరెక్టర్ మల్లికార్జున, మండల విద్యాధికారి రవిచంద్ర కుమార్‌లు హాజరైయారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల అమ్మాయిలు మానశిక, శారీరక ఒత్తిడికి గురి కావడం మరియు ప్రసవ సమయంలో తల్లి బిడ్డ ప్రాణాలు కోల్పోతారని తెలిపారు. ఆడ పిల్లలకు 18 సంవత్సరాలు, మగ పిల్లలకు 21 సంవత్సరాలు నిండిన తరువాతే వివాహాలు చేయాలన్నారు. బాల్య వివాహం చేసుకున్న, నిర్వహించిన, సహకరించినా రెండేళ్ల జైలు శిక్ష లేదా లక్ష రూపాయలు జరిమానా ఉంటుందన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు చేయాలని ప్రయత్నిస్తుంటే వెంటనే టోల్ ఫ్రీ నంబర్లు 1098, 100 మరియు 112 లకు సమాచారం అందిస్తే తగిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కమలమ్మ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరిప్రసాద్, అంగన్వాడి కార్యకర్తలు మరియు బాలికలు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ లైన్ మార్చాలని వినతి

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్త చెరువులోనే బీసీ కాలనీలో గుండా వెళ్లిన 33 కెవి మెయిన్ విద్యుత్ లైన్ ను మార్పించాలని పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డికి టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు కోరారు. గతంలో ఈ విద్యుత్తు లైను కాలనీలోనే ఇళ్ల పైన మరియు బిసి హాస్టల్ పైభాగాన వెళ్లిందని, దీనితో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, వర్షాకాలంలో గాలులు వీచినప్పుడు ఆ వైర్లు తెగి కింద పడే అవకాశాలు ఉన్నాయని, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా ఈ విద్యుత్ లైన్ ను విద్యుత్తు ఉన్నత అధికారులకు ఈ విషయాన్ని తిరిగి చెప్పి వాటిని తక్షణమే మార్పించాలని వారు కోరారు. కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

ఈనెల 16 నుంచి రెవిన్యూ సదస్సులు

రైతులు సద్వినియోగం చేసుకోవాలని డి.టి.వెల్లడి

విశాలాంధ్ర-అగళి: గ్రామస్థాయిలో రైతులు ఎదురుకొంటున్న సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం ఈనెల 16 నుంచి 27 వరకు రెవిన్యూ గ్రామాల వారిగా సదస్సులు నిర్వహస్తున్నట్లు డిప్యూటీ తహసీల్దార్ సుబ్బారావు తెలిపారు. 16 న నరసంభూది గ్రామపంచాయతీ కేంద్రంలో, 17 న ఏ కేడిహళ్లి, 19న మదూడి, 20 న రావుడి 21, ఇనగలూరు 22, కోడిపల్లి 23, హెచ్ డి పల్లి 24న, పి.బ్యాడిగేరా 27 న, ఆగళి ఆయా గ్రామ పంచాయతీల సచివాలయంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. రైతులు భూమికి సంబంధించిన సమస్యలు ఏవైనా ఉన్నా ఉదయం 10 గంటల నుండి సాయంకాలం 5 గంటల వరకు అర్జీలు స్వీకరించబడునని తెలిపారు. 40 రోజుల లోపల ఆ సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు డిప్యూటీ తాహసిల్దార్ తెలిపారు. అవకాశాన్ని భూ సమస్య ఉన్నా రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్లు క్షేత్రస్థాయిలో పని చేయాలి

విశాలాంధ్ర-బుక్కపట్నం: నూతనంగా ఎన్నికైన ఫీల్డ్ అసిస్టెంట్లు క్షేత్ర స్థాయిలో పనిచేయాలని ఎంపీడీవో శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన ఫీల్డ్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్లు తమ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేసి ఒక ప్రణాళిక బద్ధంగా ప్రతి కూలికి 300 రూపాయలు వచ్చే విధంగా పనిచేయించాలని తెలిపారు. హార్టికల్చర్, హౌసింగ్ మ్యాప్, ఉపాధి హామీ పథకంలో లేబర్ టార్గెట్ పూర్తి అయ్యేవిధంగా పనులు చేయించాలని సూచించారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ ఈశ్వరయ్య, ఉపాధి హామీ సిబ్బంది,ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

సెబ్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ -సెబ్ డిప్యూటీ కమిషనర్

విశాలాంధ్ర-కదిరి: సెబ్‌స్టేషన్‌ను మంగళవారం సెబ్ డిప్యూటీ కమిషనర్ విజయ్ శేఖర్ ఆకస్మిక తనిఖీ చేశారు. కార్యాలయంలోని పలు రికార్డులు పరిశీలన అనంతరం సిబ్బందికి పలు సూచనలిస్తూ పాత నేరస్థులపై నిఘా ఉంచాలని సిబ్బందికి ఆదేశించినారు. మద్యం సరఫరా అయ్యే మార్గాలలో రూట్ వాచ్ చేయాలన్నారు. పక్క రాష్ట్రం నుంచి మందు రాష్ట్రంలోకి రాకుండా గట్టి చర్యలు చేపట్టాలని, విధుల్లో అలసత్వం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐ నాగేంద్రమ్మ ,ఎస్ ఐ అహ్మద్ అలీ భాష సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాలో 1278.2మి మీ వర్షపాతం

విశాలాంధ్ర-పుట్టపర్తి: జిల్లా వ్యాప్తంగా మంగళవారం తెల్లవారుజామునకు కురిసిన వర్షాలకు 1278.2 మీ. మీ వర్షపా తం కురిసింది. ఈ మేరకు మంగళవారం రెవిన్యూ గణాంకాలు అధికారి ప్రకటించారు. ఇటీవల కాలంలో ఇంత వర్షం కురవడం ఇదే మొదటిసారి. జిల్లాలో అత్యధికంగా నల్లచెరువు మండలంలో 200.2మీ మీ వర్షం కురియగ తనకల్లులో 94.5మీ మీ, ఆమడూరులో 86.4మీ మీ అత్యధికంగా వర్షం కురిసింది. అతి స్వల్పంగా తలుపులు మండలంలో 3.2 మీ మీ వర్షం కురువగా మిగతా 21 మండలాలలో ఒక మోస్తాదు వర్షం కురిసింది. వర్షానికి పలు మండలంలో చెక్ డ్యాములు, చెరువుల్లోకి నీరు చేరుతోంది. అయితే ఈ వర్షం మరో 20 రోజుల క్రితం కురిసి ఉంటే ఖరీఫ్ పంటలు పెట్టుకోవడానికి అవకాశం ఉండేదని రైతులు భావిస్తున్నారు. అదును తప్పి కురిసినందున వ్యవసాయానికి ఉపయోగం లేదంటున్నారు. కానీ ఈ వర్షాల వల్ల కుంటలలో ,చెక్ డాములలో నీరు చేరినందుకు వ్యవసాయ బోరులలో నీటిమట్టం పెరిగే అవకాశాలు ఉన్నట్లు రైతులు పేర్కొంటున్నారు.

వర్మి కంపోస్ట్ తయారి పై అవగాహన - ఎంపీడీవో నిర్మల కుమారి

విశాలాంధ్ర-శింగనమల : తడి, పొడిచెత్త వేరు చేసి వర్మి పోస్ట్ తయారు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో నిర్మలకుమారి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని కల్లుమడి చెత్త నుండి సంపద తయారీ కేంద్రం వద్ద రెండవ రోజు శిక్షణ కార్యక్రమంలో భాగంగా సర్పంచులకు పంచాయతీ కార్యదర్శులకు శానిటైజర్ వర్కర్లకు శిక్షణ కల్పించారు. తడి చెత్త పొడి చెత్త వేరు వేరుగా విభజించాలని, అందులోని ప్లాస్టిక్ కవర్లను వేరువేయాలని, చెత్తతో సంపాదన తయారు చేయవచ్చని సూచించారు.పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, శానిటైజర్ వర్కర్లు తదితరు పాల్గొన్నారు

భక్తులతో పోటేత్తిన నెమకల్లు...

విశాలాంధ్ర-బొమ్మనహాల్ : మండలంలోని నేమకల్లు గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయస్వామి వారికి శ్రావణ మాసం రెండవ మంగళవారం విశేష పూజలు జరిగాయి. ప్రధాన అర్చకులు అనిల్ కుమార్ చార్యులు, సంతోష్ కుమార్ చార్యులు పూజలు జరిపించారు. వెకువజామున సుప్రభాత సేవ, పంచామృత అభిషేకం, నిర్మల్య విసర్జన, విష్ణు పారాయణం, అష్టోత్తర పూజలు నిర్వహించి విశేష పుష్పలంకరణ చేసి నైవేద్యం సమర్పించినా అనంతరం మహామంగళ హారతి ఇచ్చారు.వందలాది భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ సన్నిధిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శ్రావణమాసం సందర్భంగా వేలాది భక్తులు వస్తున్న నేపథ్యంలో బొమ్మనహాల్ ఎస్ ఐ శ్రీనివాసులు బందోబస్తు నిర్వహించారు.

పంట నమోదు తప్పనిసరి

విశాలాంధ్ర-బొమ్మనహాల్: రైతులు తమ పంటలను నమోదు చేయించుకోవాలని బొమ్మనహాల్ వ్యవసాయ అధికారి సాయికుమార్ అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా వివిధ రకాల పంటలు సాగు అయినట్లు ప్రాథమికంగా అంచనా ఇప్పటివరకు 9,700 ఎకరాలలో సాగు అయినట్టు తెలిపారు. ఖరీఫ్ లో సాగుచేసిన రైతులు తమ పంటలను ఈ పంట నమోదు చేయించుకోవాలని ప్రభుత్వం నుండి అందే సంక్షేమ పథకాలకు అర్హులు అవుతారని క్రాప్ రుణాలకు వడ్డీ మాఫీ కావాలన్నా ఈ పంట నమోదు తప్పనిసరిగా ఉండాలన్నారు. సెప్టెంబర్ 15వ తేదీ వరకు అవకాశం ఉందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏవో కోరారు.

సర్పంచులకు రెండో రోజు శిక్షణ

విశాలాంధ్ర-కూడేరు: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు గ్రామపంచాయతీ సర్పంచ్ లకు రెండవ రోజు శిక్షణ కార్యక్రమం జరిగినది. నాడు పంచాయతీ సర్పంచ్‌లకు పంచాయతీ కార్యదర్శులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు పారిశుధ్యం, ఘన వ్యర్థాలు నిర్వహణ పై క్షేత్ర స్థాయి పర్యటన లో భాగంగా కూడేరు ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ ను సందర్శించడం జరిగింది. పారిశుధ్యం, ఘన వ్యర్థాల నిరవహణ, వేస్ట్ కలక్షన్ ప్రాసెస్, వేస్ట్ మేనేజ్మెంట్ ప్రాసెస్, వర్మి కంపోస్ట్మార్కెటింగ్ విధానాలపై క్షేత్ర స్థాయి పరిశిలనలో క్లాప్‌మిత్రాలతో అవగాహన కల్పించడంలో భాగంగా శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నాగభూషణ్ రెడ్డి, ఈవోపిఆర్ అండ్ ఆర్‌డి లక్ష్మీ నరసమ్మ, ట్రైనర్లుగా పంచాయతీ కార్యదర్శులు మురళీకృష్ణ ,పవనకుమారి, రఘురాం, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు .

నారాయణ సేవలో భాగంగా వైద్య శిబిరం ఏర్పాటు

విశాలాంధ్ర-పెనుకొండ : సత్యసాయి బాబా స్వామివారి పూర్వ విద్యార్థుల సహకారంతో పెనుకొండలోని హెచ్‌ఎంటి, కాలనీలో బాబామందిరంలో ప్రతి నెలా 2వ మంగళవారం పుట్టపర్తి నుంచి వచ్చిన వైద్య బృందం వారు క్యాన్సర్, లివర్, కిడ్నీ, పక్షవాతం తదితర బాధలతోను, దీర్ఘకాలిక వ్యాధులతో ఉన్నవారికి ఉచితంగా చికిత్సలందించి, ఉచితంగా మందులు ఇచ్చినారు. అవసరమైన వారిని పుట్టపర్తి హాస్పిటల్ తీసుకొని వెళ్లి అక్కడ చికిత్స చేసి పంపుతామని, కావున పెనుకొండ చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్న ప్రజలు అందరు కూడా ఈ అవకాశాలు వినియోగించుకొని, అవసరం ఉన్నవారు వైద్య సహకారము పొందవలెనని కోరారు. వైద్యసహకరం అవసరం ఉన్నవారికి తెలియజేసి ఈ సేవా కార్యక్రమంలో అందరిని కోరుకుంటున్నామని సత్య సాయి సేవ సమితి తాలూకా అధ్యక్షులు శంకర్ తెలిపారు.

పంచాయతీల అభివృద్ధికి కృషి చేయండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: గ్రామ పంచాయతీల అభివృద్ధికి పంచాయతీ సర్పంచులు, గ్రామ కార్యదర్శులు ఆయా పంచాయతీల అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి విజయ్ కుమార్‌రెడ్డి తెలిపారు. మూడు రోజుల శిక్షణ తరగతుల్లో భాగంగా మంగళవారం కొత్తచెరువులోని చెత్తతో సంపద కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పొడి చెత్త, తడిచెత్తను సేకరించి కేంద్రాలకు తరలించి సేంద్రీయ ఎరువులను తయారు చేసి ఆర్థిక అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని కోరారు. ఎప్పటి కప్పుడు పంచాయతీల్లో పన్నులు వసూళ్లు చేసి అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీటి సమస్య వీధిలైట్లనే సక్రమంగా ఏర్పాటు చేయాలన్నారు వర్షాలు వస్తున్నందున సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జలజీవన్ పథకం ద్వారా గ్రామాల్లో ప్రజలకు ఉచితంగా కులాయి కనెక్షన్ అందించి తాగునీటిని సరఫరా చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో బారన్ సాహెబ్, సూపర్నెంట్ మహబూబ్‌వలి, మేజర్ పంచాయతీ ఇంచార్జి కార్యదర్శి సురేందర్ రెడ్డి, కార్యదర్శులు శ్రావణ్, గంగాధర్ రెడ్డి, సుధాకర్, సర్పంచులు రాధా నాగరాజు, అలివేలమ్మ, కేశవరెడ్డ, తదితరులు పాల్గొన్నారు.

అరుణాచలం గిరిప్రదక్షిణకై ప్రత్యేక బస్సులు

విశాలాంధ్ర-కదిరి : పౌర్ణమి సందర్భంగా అరుణాచలం గిరిప్రదక్షణలో పాల్గొనేందుకు భక్తాదుల కోరిక మేరకు కదిరి డిపో నుండి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ మైనుద్దీన్ తెలిపారు. గురువారం ఉదయం 9 గంటలకు సూపర్ లగ్జరీ, ఎక్స్-ప్రెస్ బస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈబస్‌లు కాణిపాకం, కంచి, గోల్డెన్‌టెంపుల్ దర్శనం అనంతరం అరుణాచలం వెళ్తుందన్నారు. సూపర్ లగ్జరీ బస్సులోచార్జి రూ.1300, ఎక్స్-ప్రెస్ సర్వీసులో రూ.1050 అని, ఆన్‌లైన్ టిక్కెట్టు కోసం ఇతర వివరాలకు ఫోన్: 99592 25892, 90525 37054 తెలుసుకోవచ్చన్నారు.

మూడు రోజుల పాటు జాతీయ జెండాను ఎగర వేయండి

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ పట్టణ కేంద్రం నందు మంగళవారం బిజెపి ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షులు ఏనుమల రామకృష్ణ భారత ప్రధానమంత్రి మోడీ పిలుపుమేరకు ప్రతి ఇంటి మీద జాతీయ జెండాను మూడు రోజులపాటు 13వ తేదీ, 14వ తేదీ, 15వ తేదీలు స్వాతంత్ర దినో త్సవం సందర్భంగా ఇంటి మీద జెండా ఎగరేసి జాతీయతను తెలియజేయండి. జెండాకు గౌరవప్రదమైన విలువనిస్తూ భారతీయులు స్వాతంత్ర విలువలను భవిష్యత్ తరాలకు తెలియజేయడానికి అందరూ తెలిపాలని పిలుపునివ్వడంతో రామకృష్ణ తన ఇంటి మీద జెండాను ఎగరవేసి జాతీయ సమైక్యతకు పిలుపునిచ్చారు.